# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 17 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 260 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:14 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా కె.పద్మజ

హైదరాబాద్, జనవరి16 (ప్రజాజ్యోతి): దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్(పీసీఓఎం)గా కె.పద్మజ బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ 1991 బ్యాచ్‌కి చెందిన పద్మజ పీసీసీ ఎంగా విధులను నిర్వర్తిస్తూనే పీసీఓఎంగా అదనపు బాధ్యతలను నిర్వహించారు. దక్షిణమధ్య రైల్వేలో మొదటి మహిళా

మిగతా1 2లో..

## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

### సుప్రీంను ఆశ్రయించిన బీఆర్ఎస్

న్యూఢిల్లీ,జనవరి16(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు

మిగతా 2లో..

# అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

- ప్రక్రియను విజయవంతంచేసిన ఇస్రో
- ప్రపంచంలో నాల్గవ దేశంగా భారత్ ఖ్యాతి
- డాకింగ్ ప్రక్రియ విజయవంతం
- విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటన
- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ




బెంగళూరు,జనవరి16(ప్రజాజ్యోతి): ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది.

మిగతా 2లో..

## కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

- ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,జనవరి16(ప్రజాజ్యోతి): పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు

మిగతా 12లో..



# ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం

- అవినీతి అడ్డుకుని పేదల సంక్షేమానికి ఖర్చుపెడతాం
- బీఆర్ఎస్‌ది దోపిడీ పాలన.. అందుకే నిధుల కొరత
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలకవ్యాఖ్యలు
- పెట్టుబడుల కోసం దావోస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

ఢిల్లీ, జనవరి16 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో దోపిడీ విపరీతంగా పెరిగిందని, అందుకే కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు అధికారం ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల గ్యారెంటీ పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పీసీసీ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, షబ్బీర్ అలీ, సంపత్, ఢిల్లీ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. అవినీతిని అడ్డుకుంటే చాలు ఆ నిధులు పేదలకు పంచవచ్చని చెప్పారు. తెలంగాణలో అదే చేశామని అన్నారు. కేసీఆర్ తెలంగాణను దోచుకున్నారని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళ్తున్నాం, వచ్చాక ఎన్ని నిధులు తీసుకొచ్చామో చెబుతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేజ్రీవాల్ లిక్కర్ పార్టనర్ బీఆర్ఎస్‌ను తెలంగాణలో ఓడించామని చెప్పారు. ఇప్పుడు ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల వరకు

మిగతా 2లో..

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం రేవంత్

### కేంద్రమంత్రులతో వరుస భేటీలు అటవీభూముల బదలాయింపుపై చర్చ

న్యూఢిల్లీ,జనవరి16(ప్రజాజ్యోతి): ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ,

మిగతా 12లో..

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

- మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు
- హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే
- గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా
- సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్

న్యూఢిల్లీ,జనవరి 16 (ప్రజాజ్యోతి): గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు



కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు,

మిగతా 12లో..

# నటుడి సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు



ముంబై,జనవరి16(ప్రజాజ్యోతి): బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

### 12మంది మావోలు హతమైనట్లు ప్రకటన

రాయపూర్,జనవరి16(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు. ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు.

## నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

### ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి16(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్–పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య

మిగతా 12లో..

## కృష్ణాజలాల పంపిణీలో కీలక నిర్ణయం

### విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం

హైదరాబాద్,జనవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది. పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల


మిగతా 12లో..

# ఏసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారు

- తప్పు చేయలేదు.. చేయబోను కూడా
- లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా?
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
- ఈడీ ఇచారణ అనంతరం మీడియాతో కేటీఆర్
- 7గంటలపాటు విచారించిన అధికారులు
- నిధుల మళ్లింపుపైనే అధికారుల దృష్టి

హైదరాబాద్,జనవరి16(ప్రజాజ్యోతి): ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు.

మిగతా 2లో..



# సంపాదకీయం

## కలవర పెడుతున్న కల్తీ ఆహారం !

భోజన ప్రియులు పెరిగారు. ఇంటివంటకన్నా బయట బిర్యానీలు, కరీలకు ప్రాముఖ్యం పెరిగింది. అలాగే కరీపాయింట్స్ పెరిగాయి. రుచికరమైన హోటళ్లు ..అమ్మచేతి వంట అంటూ ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ఇలాంటి అనేక హోటళ్లలో పరిశుభ్రత డొల్ల అని ఇటీవల అధికారుల వరుస దాడలతో బట్టబయలు అయ్యింది. పరిశుభ్రత, నాణ్యత అన్నవి పక్కకు పోయాయి. ప్రపంచవ్యాప్తంగా మాంసాహార ప్రియులే ఎక్కువగా ఉంటారు. శాఖాహారం కన్నా మాంసాహారాన్నే చాలా మంది ఇష్టంగా ఆరగిస్తుంటారు.ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్ లేదా మటన్ తెచ్చుకోవాల్సిందే. అమ్మ లేదా భార్యతో రుచికరంగా వండించుకుని తినాల్సిందే. ఇటీవల కాలంలో హోటళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్ లైన్ ఎ÷-లాట్ ఫామ్స్ వచ్చిన తర్వాత ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఒక్క క్లిక్‌తో బిర్యానీ ఇంటి ముందుకే రావడంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ పెట్టుకుని తినేస్తున్నారు. అయినా ఆదివారం రోజును అంతా ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఆ రోజు ఇంట్లో కచ్చితంగా నాన్ వెజ్ ఉడకాల్సిందే. లేదంటే ఏదో వెలితిగా అనిపిస్తుంటుంది. రోజు కచ్చితంగా నాన్ వెజ్ తినాల్సిందే అనే విధంగా పరిస్థితి తయారయ్యింది. ఇదే అదనుగా అనేకులు హోల్ బిజినెస్ రంగంలోకి దిగారు. రుచికరమైన, శుచికరమైన వంట అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ బొద్దింకలు, వెంట్రుకుల, మేకులు, జెర్రీలు ఇలా ఒకటేమిటి రకరకాల వస్తువులు , ప్రాణులు బిర్యానీల్లో దర్శనమిస్తున్నాయి. మాంసాహార ప్రియులకు ఆదివారం ప్రత్యేకమైన రోజు. చాలా దేశాల ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు స్థానిక చట్టాల ప్రకారం తమ ఉద్యోగులకు వారానికి ఓ రోజు ఇవ్వాల్సిన సెలవు దినాన్ని ఆదివారంగా ఎంచుకున్నారు. వారం మొత్తం కష్టపడి పని చేసిన ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడి, శరీర అలసటతో ఉంటారు. ఆ ఒక్కరోజు మాత్రం కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. అయితే మానవజాతి ఆవిర్భావం నుంచి నాన్ వెజ్ తినడానికే మనిషి ఎక్కువగా ఇష్టపడుతుంటాడు. అయితే ఆదివారం రోజున తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిసే సమయంలో మాంసాహారం ఉంటే ఇంక ఆ మజానే వేరుగా ఉంటుంది. అందుకే ఆదివారం రోజున చికెన్, మటన్, చేప వంటి మాంసాహారాలు తినేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాగే పిల్లలు కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్తూ వారం మొత్తం బిజీబిజీగా ఉంటారు. ఆ ఒక్కరోజే ఇంటి వద్ద ఉంటారు. అందుకే ఈ రోజున నాన్ వెజ్ తినేందుకు ఎక్కువగా మంది మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో ఆదివారాలు హోటళ్లకు గిరాకీ పెరుగుతోంది. సంప్రదాయమే కాలక్రమేనా సంస్కృతిగా మారి పోయింది. ఆదివారం మాంసాహారం తినని కుటుంబం అంటూ ఉండదు. దాదాపు ప్రతిఒక్కరూ ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు ఆదివారాన్ని ప్రత్యేకంగా చూస్తారు. ఆ రోజు నాన్ వెజ్ తీసుకురాకపోతే పిల్లలు పెద్ద యుద్ధమే చేస్తుంటారు. దీంతో ఆదివారం నాన్ వెజ్ తినడం తప్పని సరిగా మారిపోయింది. అందుకే ఆదివారం నాడు చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతుంటారు. అదేరీతిలో హోటళ్లు కూడా కిక్కిరిసి పోతున్నాయి. ముందే ఆర్డర్ ఇవ్వడం, రిజర్వ్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న హోటళ్లు కూడా శుచి, శుభ్రత, నాణ్యత విషయంలో డొల్ల అని తేలింది. వారి కిచెన్‌లను పరిశీలించినప్పుడు పాచిపోయిన, కాలం చెల్లిన పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి,వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు. కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశిరచింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. ఇన్ని శిక్షలున్నా కల్తీ నిరా ఘాటంగా జరిగిపోతూనే వుంది. కల్తీ ఆహారానికి సంబంధించి ప్రభుత్వాలు కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకి కళ్లెం వేయగలం అని గుర్తించాలి. అందుకే భోజన ప్రియులు ఇవన్నీ గుర్తించి తినడం మంచిది. లేకుంటే లేని రోగాలను, క్యాన్సర్‌లను కొని తెచ్చుకోవడం జరుగుతుంది.

## ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న ప్రయాగ్‌రాజ్

ప్రయాగ్‌రాజ్,జనవరి16(ప్రజాజ్యోతి): భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మూడో రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు నాలుగోరోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు. మకర సంక్రాంతి రోజున అంటే మంగళవారం నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది. అంటే 189 దేశాల జనాభా కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు. మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు. వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. నైపుణ్యంతో ఈటెలు, కత్తులు పట్టుకోవడం నుండి ఉద్వేగభరితంగా డ్రమ్ములు వాయించడం వరకు, వారి ప్రదర్శనలు పురాతన సంప్రదాయాల ఉత్సాహభరితమైన వేడుక అని అధికారిక ప్రకటన తెలిపింది. మహాకుంభ్‌లో పురుష నాగ సాధువులే కాకుండా, పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మఠాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు.శ్రీ పంచాయతీ అఘోరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఘోరా మొదట 'అమృత స్నాన్' తీసుకున్నారు.

# ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారు

మొదటిపేజీ తరువాయి..

దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్‌ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా-ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో భారాస కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. ఉ



దయం 10.40 గంటల నుంచి ఈడీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు. ఈ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, బాల్క సుమన్, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో పలువురు భారాస నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని భారాస కార్యకర్తలకు సూచించారు.

# ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..




రుణమాఫీ చేశామని స్పష్టం చేశారు. తెలంగాణలో విజయవంతంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. తెలంగాణలో 55 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. తెలంగాణలో మహిళల కోసం ఉచిత ప్రయాణం అమలు చేశామన్నారు. తెలంగాణలో తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని సీఎం రేవంత్ తెలిపారు. ఢిల్లీ ప్రజలకు రెండు గ్యారంటీ హామీలు ఇస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం సోనియా గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పార్టీకి చాలా నష్టం జరిగినా సరే.. హామీ నిలబెట్టుకున్నారు తప్ప వెనుకడుగు వేయలేదని ఉద్ఘాటించారు. షీలా దీక్షిత్ సీఎంగా ఉన్నప్పుడు మాత్రమే ఢిల్లీలో అభివృద్ధి జరిగింది తప్ప ఆ తర్వాత పరిస్థితి ఎలాంటి దుస్థితికి చేరుకుందో చూడాలని అన్నారు. ఢిల్లీలో అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇటు సీఎంగా కేజ్రీవాల్, అటు పీఎంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీకి చేసింది ఏమీ లేదని విమర్శించారు. అబద్ధాలు ఆడటంలో ప్రధాని మోదీ, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకటేనని ఎద్దేవా చేశారు. ఇద్దరూ కలిసి ఢిల్లీని నాశనం చేశారని, ఇద్దరూ వేర్వేరు కాదు. ఒక్కటేనని విమర్శించారు. ఢిల్లీని బాగుచేయాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందేనని అన్నారు. వాతావరణ కాలుష్యమే కాదు, రాజకీయ కాలుష్యాన్ని కూడా ఈ ఇద్దరూ కలిసి పెంచారని మండిపడ్డారు. తెలంగాణలో అమలు చేస్తున్న మాదిరిగానే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

మొదటిపేజీ తరువాయి..

కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి




జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. 'అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగా నిలిచింది' అని ప్రధాని రాసుకొచ్చారు.

## దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా కె.పద్మజ

మొదటిపేజీ తరువాయి..

పీసీఓఎంగా పద్మజ బాధ్యతలు చేపట్టడం గమనార్హం. భారతీయ రైల్వేలో 30 ఏళ్లకు పైగా సేవలు అందిస్తోన్న ఆమె గతంలో దక్షిణ మధ్య రైల్వేలో హైదరాబాద్, సికింద్రాబాద్, గుంతకల్ డివిజన్‌లలో వివిధహోదాల్లో పనిచేశారు. అలాగే గోదావరి ఫెర్టిలైజర్స్ సంస్థ సలహాదారు (రవాణా)గా, జీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన ఆమె దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, దక్షిణ మధ్య రైల్వే లలిత కళా సమితి సికింద్రాబాద్ ప్రెసిడెంట్‌గా సేవలు అందిస్తున్నారు.

## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకంగా ఎస్‌ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్‌ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్‌ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్‌ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్‌ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్‌ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్‌ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విషయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

# నటుడి సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

మొదటిపేజీ తరువాయి..

ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు సమయమనం పాటించాలి' అని కరీనా కపూర్ తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారని కరీనా కపూర్ బృందం ధృవీకరించింది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, ఆయన అభిమానుల ప్రార్థనలు ఫలించాయని, ఆపరేషన్ చేసిన వైద్య బృందానికి ధన్యవాదాలని తెలిపారు.

## తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయం

### జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

న్యూఢిల్లీ,జనవరి16(ప్రజాజ్యోతి): ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్‌ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.



## నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )

సారంగాపూర్ మండలం బండరేవు తండా లో ప్రసిద్ధ నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. గిరిజన సోదరుల ఆరాధ్య దైవం నాను మహారాజ్ ఆలయాన్ని దర్శించుకోవడం, జాతర ఉత్సవాల్లో





పాల్గొనడం ఆనందగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్రతీ గిరిజన మూరుముల గ్రామానికి కనీస సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో భాగంగా పలు క్రాడా కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలో గెలిచిన క్రీడా కారులకు అభినందనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

జన్నారం జనవరి 16 (ప్రజా జ్యోతి న్యూస్ ):

జన్నారం శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ కోరారు. గురువారం మండలం కలమడుగులో ఉన్న రైతు వేదిక వద్ద



ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన ప్రారంభించారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామాలలో నేరాలు, దొంగతనాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ గౌడ్, నాయకులు, తదితరులు ఉన్నారు.

## సాగుకు యోగ్యం కానీ భూములపై సర్వే

జన్నారం జనవరి 16( ప్రజా జ్యోతి న్యూస్):

జన్నారం మండలంలోని కొత్తపేటలో సాగుకు యోగ్యంకానీ భూములపై మండల అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తపేట గ్రామ



శివారులో స్థానిక తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ అక్రమ్, పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే నిర్వహించారు. రైతు భరోసా విషయమై ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను నిర్వహించామని వారన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

బెల్లంపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి):

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ చదువుతున్న 1, 3, 5 సెమిస్టర్ల విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోపు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ఏకాంబరం తెలిపారు. ఈ సెమిస్టర్ లకు సంబంధించిన పరీక్షలు మార్చి నెలలో జరగనున్నాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులు పై విషయాన్ని గమనించి వెంటనే ఫీజు చెల్లించాలని సూచించారు. ఇతర వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.




## లబ్ధిదారుల జాబితా రూపకల్పనకై పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజా జ్యోతి )

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి




క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ, వార్డు సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందేలా సమగ్ర లబ్దిదారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు సంబందించి అర్హులైన లబ్దిదారుల ఎంపికను ఈనెల 19వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులను గుర్తించాలని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీకి కుటుంబ ఆదాయం, భూములు వంటి విషయాలను ప్రమాణికంగా తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వివిధ పథకాలకు సంబందించి అధికారులు గుర్తించిన లబ్దిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో వివిధ పథకాలకై ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబందించి పంటను సాగు చేస్తున్న భూములను పారదర్శకంగా గుర్తించాలని తెలిపారు. సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, వెంచర్లు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని, సాగుకు యోగ్యంగా ఉండే



భూముల వివరాలతో జాబితా తయారు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదర్శకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తికాని అర్హులందరూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో తమ వివరాలు తెలియజేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ (6305646600)ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీఓ లు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, జెడ్పీ సిఈఓ గోవింద్, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డీఓ విజయలక్ష్మి, వ్యవసాయాధికారి అంజిప్రసాద్, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )

నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, రైతులు ఇకపై ఈ బోర్డు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోర్డు ఏర్పాటులో రైతుల కృషితో పాటు కేంద్ర మంత్రి ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు వీరేశ్, విలాస్, పోతన్న, వొడిసెల అర్జున్, అర్జున్, సాహెబ్ రావ్, శ్రవణ్, రాజేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్, తిరుమల చారి, దినేష్,



విజయ్, కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రావణ్, ఎల్లయ్య, లక్ష్మా రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల మాహా సభలను విజయవంతం చేయండి: ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్

నిర్మల్ టౌన్ జనవరి,16(ప్రజాజ్యోతి)

భవన ,నిర్మాణ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా సమావేశం సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ఎస్ విలాస్ మాట్లాడుతూ




భవనిర్మాణ కార్మికుల సమస్యలు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయని అన్నారు నిర్మల్ జిల్లాలో యూపీ,ఎంపీ,రాజస్థాన్ ల నుండి వచ్చే కార్మికులు ఇక్కడ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని, కార్మిక చట్టాలు గాని, యూనియన్ నియమ నిబంధనలు పాటించడంలేదన్నారు. కార్మిక చట్టం ప్రకారము 8 గంటల పని చేయాలని, యూనియన్ లో సభ్యత్వం తీసుకొని, నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని భవనిర్మాణ కార్మికులు ఐక్య మతంతో పోరాటం చేయాలన్నారు. మండల మహాసభలు నిర్వహించడానికి ఈ నెల 21న భైంసా,ఫిబ్రవరి 1న ఖానాపూర్,నిర్మల్ ఫిబ్రవరి 5న జరపడానికి తీర్మానించామని తెలిపారు.అదేవిధంగా జిల్లా మహాసభలో ఫిబ్రవరి 24న నిర్వహించడానికి నిర్ణయించమన్నారు.మండల మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భవనిర్మాణ కార్మికులు మేస్త్రీలు , పెయింటర్లు,పీఓపి, వడ్రంగులు వడ్డర్లు కార్పెంటర్లు ,ప్లంబర్,ఎలక్ట్రీషన్లు, అదేవిధంగా 19 రకాల భవనిర్మాణ కార్మికులు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని, మండల మాహా సభలు,జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ,సభ్యత్వం కూడా చెల్లించాలని భవనిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కుమార్ కామ్రేడ్ నజీర్ కామ్రేడ్ అంబదాస్ ,కామ్రేడ్ ఉపాలి కామ్రేడ్ చిలుకూరిస్వామి కామ్రేడ్ లతీఫ్ కామ్రేడ్ బాలు కామ్రేడ్ కడ కుంట్ల నర్సింలు కామ్రేడ్ భూక్య రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# బాధ్యత తో విధులు నిర్వర్తించాలి

### రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్

### ఎస్సైలుగా పదోన్నతి పొందిన పోలీసులను అభినందించిన సి.పి

మంచిర్యాల ప్రతినిధి...జనవరి 16.. ప్రజాజ్యోతి.

పదోన్నతి పొందిన పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని పదోన్నతి తో మరింతగా బాధ్యత పెరుగుతుందని రామగుండం



కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏ.ఎస్.ఐ లు గా పనిచేస్తూ ఎస్.ఐ గా పదోన్నతి పొందిన 13 మంది పోలీసులను అభినందించి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో



అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటారని మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.సి.పి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏ.సీ.పీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నర్సింహులు, ఏ.ఆర్ ఏ.సి.పి ప్రతాప్, సుందర్ రావు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు ప్రారంభం రైతు కంట్లో ఆనందం

ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 16 రిపోర్టర్ ఎలిగేటి వంశీకృష్ణ

నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, రైతులు ఇకపై ఈ బోర్డు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోర్డు ఏర్పాటులో రైతుల కృషితో పాటు ఎంపీ ధర్మపురి అరవింద్ గారి కృషి కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు వీరేశ్, విలాస్, పోతన్న, వొడిసెల అర్జున్, అర్జున్, సాహెబ్ రావ్, శ్రవణ్, రాజేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్, తిరుమల చారి, దినేష్, విజయ్, కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రావణ్, ఎల్లయ్య, లక్ష్మా రెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )

దిలావర్ పూర్ మండలం వడ్డేపల్లి గ్రామంలో వడ్డెర సంఘ నూతన





భవన నిర్మాణానికి గురువారం బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. సంఘ భవనం మంజూరు చేయించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ను కలిసిన ఎమ్మెల్సి అభ్యర్థి

నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )

బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా



ఉమ్మడి అదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ - కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గురువారం కలిశారు. ఈ సందర్భంగా రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల గురించి పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే

నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి ):

నిర్మల్ జిల్లా పింజారిగుట్టలో గురువారం కొత్త రేషన్ కార్డు అభ్యర్థుల



వివరాలు సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అక్బర్, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**అడ్డాకుల, జనవరి 16 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగల్చేడ్ గ్రామానికి చెందిన ఎం.డి జాంగిర్ గుండెపోటుతో ఇటీవల మరణించారు. జాంగిర్



స్నేహితులు (2003u2004) బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం 26 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. చంద్రశేఖర్, డి. శ్రీనివాసులు, శీను నాయక్, రాజు, నరేష్ సాగర్, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, మల్లేష్, రాజ్ కుమార్, వహీద్, సాయి కుమార్, పాల్గొన్నారు.

## అర్హులైన రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందాలి: జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల జనవరి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఇటిక్యాల మండలం లోని షేక్ పల్లె,ఇటిక్యాల,కోదండపురం గ్రామ పంచాయతీలో







గురువారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన నాపెడ్ కంపోస్టు పెట్టు–18 వేల రూపాయలతో, పశువుల షెడ్–86000 వేలు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ – 25 వేల వ్యయంతో నిర్మించిన పనులను ఆయన పరిశీలించారు. డిసెంబర్ మాసం నుండి మార్చ్ మాసంతం వరకు ఐదు నెలల యాక్షన్ ప్లాన్ క్రింద చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గల జాబ్ కార్డ్ హెూల్డర్లు,ఐదు ఎకరాల కన్నా తక్కువగా ఉండి పశువులు ఉన్న రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు ఇట్టి పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శివ జ్యోతి,పిఏ లు లావణ్య,హసన్,పంచాయతీ కార్యదర్శి,ఎఫ్ ఏలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలి

### –జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, జనవరి 16ప్రజా జ్యోతి:**
ప్రభుత్వ సంక్షేమ పథకాలైనరైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,



రేషన్ కార్డులు ఇతర పథకాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైనవారి జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను



ఆదేశించారు. గురువారం బిజనపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం మండల ప్రత్యేక అధికారి,తహసిల్దార్,ఎంపీడీవో,ఎంపీవో,ఏవోలు, గ్రామ కార్యదర్శులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా బిజినపల్లి మండలంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా మండల,గ్రామస్థాయి అధికారులు కృషి చేయాలని,ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున లబ్ది దారులకు ప్రభుత్వ పథకాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన రబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల కొరకు వచ్చిన అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు నేటి నుంచి 20 తేది వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితాను రూపొందించాలన్నారు. గ్రామస్థాయి కమిటీలోని సభ్యులు ప్రభుత్వ నియమావళిని అనుసరించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని కార్యదర్శులను మండల స్థాయి కమిటీ సభ్యులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బిజినపల్లి మండల ప్రత్యేకాధికారి,తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలు చేస్తున్న బిజెపి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు

**అలంపూర్, జనవరి 16(ప్రజా జ్యోతి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మతతత్వ విధానాలను పెంచి మత రాజకీయాలు చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీ.వీ రాఘవులు




విమర్శించారు. సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో గురువారం ప్రజల నుండి విరాళాలు సేకరించారు.
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి రాజు కోరారు. ప్రజల నుండి 7680 రూపాయలువిరాళాలు సేకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25 నుండి 28 వరకు జరుగుతాయని తెలిపారు. 25వ తేదీ లక్షలాది మందితో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. జిల్లాలో ఉన్న కార్మిక వస్తున్నారని తెలిపారు. మహాసభలలో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మతతత్వ విధానాలు పెంచి పోషించి మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అల్లంపూర్ టౌన్ కార్యదర్శి కె.వెంకటస్వామి, మండల కమిటీ సభ్యులు బి.నరసింహ నాయకులు నాగరాజు, అయ్యప్ప, చిన్న రాయుడు, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: సిఐ చంద్ర శేఖర్

### ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 16 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ ప్రధాన జాతీయ రహదారిపై నారాయణపేట ఎక్స్ రోడ్ వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మఖ్తల్ సీఐ చంద్రశేఖర్ ప్రతి ఒక్క వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.





ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది హెల్మెట్ వినియోగించిన ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా మహిళా సిఐ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారించే ఉద్దేశంతో ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణం రాజ్, శివశంకర్,పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణం రమనీయం

### వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు
### భోగ మహేశ్వరం వద్ద అంగరంగ వైభవంగా కళ్యాణ మహెూత్సవం

**నాగర్ కర్నూల్ జనవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**





గురువారం తెల్లవారుజామున శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున భోగ మహేశ్వరం వద్ద శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భోగ మహేశ్వరం వద్ద భక్తులు వేలాదిగా తరలివచ్చి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాన్ని కనులారా తిలకించి తరించారు. భోగ మహేశ్వరం వద్ద శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం సందర్భంగా భక్తుల సేవార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని చైర్మన్ మాధవరెడ్డి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రతి సంవత్సరం జనవరి 15 నుంచి 22వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. అదేవిధంగా భక్తులు కుల మతాలకు ప్రతి కగా రంగాపూర్ గ్రామంలో వెలిసిన రెండు పుణ్యక్షేత్రాలు ఆయన నిరంజన్ షావలి దర్గా 17 ఉర్స్ , 15వ తేదీ నుండి శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు నల్లమల్ల ప్రాంతం నుండి భక్తులు కుల మతాలకు అతీతంగా ఈ రెండు పుణ్యక్షేత్రాలు సందర్శించి తమ మొక్కుబడులను తీర్చుకొని ఈ ప్రాంత ప్రజలు కుల మతాలకు ప్రతిగగా నిలుస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలవడం ఆనవాయితీ. అదేవిధంగా అచ్చంపేట డిపో నుండి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక బస్సులను



ఏర్పాటు చేసినట్లు అచ్చంపేట ఆర్టీసీ డిఎం పేర్కొన్నారు .ఈ కళ్యాణ మహెూత్సవంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర క్షేత్రం చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### –ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, జనవరి 16ప్రజా జ్యోతి:
అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళు,రైతు భరోసా, రేషన్ కార్డుల పై జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు కావాలని జర్నలిస్టుల నుంచి వినతులు వస్తున్నాయని,ప్రభుత్వం పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. కాగా జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని మాట్లాడిన తొలి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అని పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.అమరేందర్

**నాగర్ కర్నూల్,జనవరి 16 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.అమరేందర్ గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని తన



చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ బాధావత్ సంతోషం సంతోష్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నలగొండ జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేసి జిల్లాకు అదనపు కలెక్టర్ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదలీలు సాధారణం

### –జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**నాగర్ కర్నూలు, జనవరి 16ప్రజా జ్యోతి**
ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమేనని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ సీతా రామారావు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని గురువారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉ ద్యోగికి బదలి సర్వసాధారణమని ఈ విషయంలో వారు ఏ ప్రాంతానికి బదిలీపై వెళ్లిన తమకంటూ ఒక గుర్తింపును,ఒక మంచి





పేరును సంపాదించుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా పనిచేసి బదిలీపై వెళ్తున్న సీతారామారావు జిల్లాకు విశిష్ట సేవలు అందించారని,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి అనేక ప్రజాసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టారని, ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలలో జిల్లా అధికార యంత్రాంగతో మమేకమై పనిచేశారని అభివృద్ధి, రెవెన్యూ అంశాలు ధరణి వంటి ఫిర్యాదుల పరిష్కారానికి కృషిచేశారని శాసనసభ,పార్లమెంట్ ఎన్నికలలో అధికారులతో అహర్నిశలు శేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దేవ సహాయం,అమరేందర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అరుణ రెడ్డి,యాదగిరి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబి చర్చ్ గ్రౌండ్లో ముగిసిన క్రీడా ఉత్సవాలు

**నాగర్ కర్నూల్. జనవరి 16ప్రజా జ్యోతి**
జిల్లా కేంద్రంలోని ఎం బి చర్చ్ ఆవరణలోని గ్రౌండ్ లో గత రెండు రోజులుగా చర్చ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడా ఉత్సవాలు నిర్వహించారు. ఈ క్రీడలు 15,16వ తేదీలలో మహిళలకు,చిన్న పిల్లలకు,యూత్ కొరకు నిర్వహించారు. ఈ క్రీడల ప్రారంభానికి ముందు ఎంపీ చర్చ్ ఆవరణలో చర్చి సంఘ పెద్దలు, సమన్వయకర్తలు చెట్లు నాటి క్రీడలను ప్రారంభించారు. క్రీడలలో భాగంగా మహిళలకు బైబిల్ క్విజ్,చిన్నపిల్లలకు రన్నింగ్ రేస్,మ్యూజికల్ చైర్,యవ్వనస్తులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతి ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు ఏ.ప్రదీప్ కుమార్,ఈ ఐ.డాని, జయసింహ,డీజే జగదీష్ లు తెలిపారు. ఈ ఆటల పోటీలకు చర్చి చైర్మన్ పి.సంపత్ కుమార్,సెక్రటరీ విజయకుమార్,బి.సంపత్ కుమార్,ఇ.డి.జేమ్స్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఊపి క్రీడలను ప్రారంభించారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు



**రాయపర్తి, జనవరి 16, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకుజనగామ జిల్లా వడ్లకొండ గ్రామం ఎస్. ఆర్ .ఫంక్షన్ హాల్లో గురువారంతన వద్ద పీ. ఏ .గా పని చేస్తున్న కొలనుపాక పరమేశ్వర్ కూతురు ప్రిన్స్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.ఆర్.అర్. ఫౌండేషన్ ప్రతినిధులుమరియు రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మరిపెడ,జనవరి16(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రజ్ఞా పాఠశాలలో గురువారం 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి,పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఒక దివ్యాంగుడు నాకు ట్రై సైకిల్ కావాలని అడగగానే పూర్వ విద్యార్థినీ విద్యార్థులు గంట్ల సజితా రెడ్డి, శోభారాణి,సురేందర్ రెడ్డి,సరిత,వెన్నె సరిత,హమీద్ కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం. ఉపేందర్ రెడ్డి,రాంరెడ్డి,నాగార్జున,యాదయ్య, రామ చంద్రయ్య,ప్రతాప్ సింగ్,కే ఉపేందర్ రెడ్డి మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పలు పార్టీ నాయకుల పరామర్శ



**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామనికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతిగౌడ్, దుబ్యాల గ్రామానికి చేరుకొని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగి రవి,బిక్కినేని సంపత్ రావు,పోలుదాసరి రాజేశం, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్,మాదిగ,జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, టేకుమట్ల మండలం అధ్యక్షులు పారనంది బుచ్చయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ , టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ,టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు బోయిన కిష్టయ్య పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ తో వరంగల్ వాయిస్, పిసిడబ్ల్యూ క్యాలెండర్ ఆవిష్కరణ



**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల నూతన ఎస్ఐ దాసరి సుధాకర్ తో మండల జర్నలిస్ట్ సురేష్ యాదవ్, ఆకునూరి సతీష్ ల ఆధ్వర్యంలో వరంగల్ వాయిస్ పత్రిక, పిసిడబ్ల్యూ న్యూస్ పత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరణ చేశారు.ఈ సమావేశంలో ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ వాయిస్ పత్రిక,పిసిడబ్ల్యూ న్యూస్ పత్రికలు నిజాలు నిర్భయంగా రాస్తూ రోజురోజుకి ప్రజలకి దగ్గర అవ్వాలని. పత్రిక మిత్రులు అందరూ ప్రజలకు,నాయకులకు మరియు అధికారులకు మధ్యవారదీల వ్యవహరిస్తూ నిజాలు నిర్భయంగా రాయాలి అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యల చిరంజీవి,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్,ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్,నరేశ్ సురేందర్,పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయుటకు సహకరించాలి

* తాసిల్దార్ ఎం. శ్రీనివాస్.
* కొత్తూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన
* ప్రభుత్వ పథకాలు అమలు కు ఫీల్డ్ విజిట్.



**రాయపర్తి, జనవరి 16, ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో క్షేత్రస్థాయి అమలు చేయాలని ఉద్దేశంతో శుక్రవారం అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా నేడు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులుక్షేత్రస్థాయిలో అమలు చేయడం కొరకు గురువారం మండలంలోని కొత్తూరు గ్రామంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక మండల తాసిల్దార్ శ్రీనివాస్ , ఏ.పీ.ఓ కుమారస్వామి,ఈ .ఓ.పి ఆర్ అండ్ డి. కూచన ప్రకాష్ , ఏ ఈ ఓ రాజేష్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి ఆస్మా కారోబార్లు పాల్గొని గ్రామస్థాయిలో ఫీల్డ్ విసిట్ సర్వేన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ఈనెల 21 నుండి రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామసభలను నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలు అందుబాటులో ఉండి సరియైన సమాచారాన్ని అందించాలని వారు కోరారు. పథకాల అమల్లో ఎలాంటి పైరవీలకు తావుండ రాదని గ్రామసభల్లో అర్హులైన వారికే పథకాలు అందేట్లు చూడాలని, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయుటకు సహకరించాలని, వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా ఎంపిటిసి కందికట్ల రాజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాటి సుదర్శన్ రెడ్డి, నరసింహారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం..!



* ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం..
* సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ను బహుకరించిన పూర్వ విద్యార్థినివిద్యార్థులు

**సంగెం,(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు,చిలిపి పనులు కష్టం,సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం మాత్రమే.. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగ నాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచిపోయి చిన్నపిల్లల కేరింతలతో సంగెం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం ఒక్కసారిగా కోలాహలంగా మారింది.ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడినవారు కొందరు,ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు,వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది.ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నా టి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి.అనంతరం పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు ఒక కంప్యూటర్ ను అందించారు.పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు.ఈ కార్యక్రమంలో గురువులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


# పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 16** పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలనిక్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఆయన గణపురం మండలంలోని కుందూరుపల్లి గ్రామంలో సర్వే ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొసం తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు.16 నుండి 20 వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డుల కొరకు సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు అయ్యారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఏఈఓ కళ్యాణ్, ఆర్ఐ రహ్మాద్ పాషా, పంచాయితీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, సర్వేయర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి




**- టి.ఎస్.జె.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్**

**వరంగల్ సిటీ, జనవరి 16 (ప్రజాజ్యోతి):** వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్ జేయు), అఫిలియేటెడ్ టు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యు జె ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ అన్నారు. గురువారం నగరంలోని ఫోర్ట్ రోడ్డులో గల రోటరీ క్లబ్ లో టీఎస్ జె యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకై టీఎస్ జేయు పోరాడుతుందని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టులకు నివేశ స్థలాలు, గృహాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్స్, ఇతర సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతే టీఎస్ జె యు ప్రధాన ధ్యేయమని అనిల్ ఈ సందర్భంగా తెలిపారు. జాతీయ, రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు త్వరలోనే టీఎస్ జెయు వరంగల్ జిల్లా నిర్వహించే తమ కార్యచరణను తెలియపరుస్తామని అన్నారు. అదే విధంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పలు రకాల ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు బత్తుల సత్యం, లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, నాగపురి నాగరాజు, ఈదశ్రీనాథ్, అశోక్, ఎన్ యు జె ఐ జాతీయ కమిటీ సభ్యులు ఉప్పుల రామచందర్, టీఎస్ జేయు స్టేట్ కమిటీ సభ్యులు రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆపద్బాంధవుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, జనవరి 16 ప్రజా జ్యోతి.** పేద ప్రజలను కష్టసుఖాల్లో పాలు పంచుకొని పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడిలా ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదుకుంటున్నారని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు ఐత సంపత్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన జలగం లావణ్య రవి దంపతుల కుమారుడు అన్వేష్ ఊపిరితిత్తులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వెంటిలేటర్ పైన చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన గురువారం అన్వేష్ వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారని అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు సంపత్ అన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కోటగుళ్ళ లో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి ప్రత్యేక పూజలు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## తీన్మార్ మల్లన్న పుట్టినరోజు భూపాలపల్లిలో మెగా రక్తదాన శిబిరం ఉచిత కంటి పరీక్షలు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17** భూపాలపల్లి జిల్లా MLC తీన్మార్ మల్లన్న గారి పుట్టిన రోజును పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ టీమ్ ప్రెసిడెంట్ కౌటం రవి పటేల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్త శిబిరము మరియు కంటి పరీక్షల కార్యక్రమన్ని నిర్వహించారు.. 50 మందికి పైగా మల్లన్న అభిమానులు రక్త దానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు వందలాది మంది ప్రజలు ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమానికి తీన్మార్ టీమ్ స్టేట్ ప్రెసిడెంట్ రజిని కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈకార్యక్రమంలో రవి పటేల్ గండు కరుణాకర్ పటేల్ తీన్మార్ టీం సభ్యులు పాల్గున్నారు.

## స్నేహితుని కుటుంబానికి పరామర్శ



**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన 1992-93 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన బోయిని సమ్మయ్య తండ్రి బోయిని లాలయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమ్మయ్య స్నేహితులు సమ్మయ్య కుటుంబాన్ని పరమర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తీగల మహేందర్ రావు,తోడేటి రవీందర్,బండి రవీందర్, నాంపల్లి వీరేశం,గంధం రాజనర్సు,కాసగాని మహేందర్,బోయినీ తిరుపతి,ఎడ్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామంలో హైస్కూల్లో జరిగిన 2010-2011 వ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో అందరూ ఒక చోట చేరి విద్యార్థి దశలో కలిసి ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

విద్యను బోధించిన గురు వులను సన్మానించారు. ఉపాధ్యాయులు దేవేందర్, ఇంద్రాదేవి, రఘుపతి,రవి,విద్యార్థులు పవన్ కళ్యాణ్, రాజ కుమార్, వెంకటేష్,

వీణ,నిరోషా, అర్చన,హరీష్,సాయి, నాగ రాజు,జయంతి, మమత,వెంకటేష్, రాజు, రజిత, శ్రావణి, కావ్య, శైలజ, లావణ్య, వెంకటేష్, తదితరులు పాలుగోన్నారు.



## కోటి దాటిన టిడిపి కార్యకర్తల సభ్యత్వం

### ఎన్టీఆర్ పెట్టిన ముహూర్తం బలమైనది
### కార్యకర్తలకు లోకేశ్ బావోద్వేగ లేఖ

అమరావతి,జనవరి16(ప్రజాజ్యోతి): తెలుగుదేశం పార్టీ సరికొత్త చరిత్ర సృష్టించింది. పార్టీ సభ్యత్వాల సంఖ్య 1,00,52,598 తో రికార్డు సృష్టించింది. కోటి సభ్యత్వాల మార్క్ దాటిన సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ రాశారు. కార్యకర్తే అధినేత అంటూ ప్రశంసించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిదని పేర్కొన్నారు. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారిందని వ్యాఖ్యానించారు. సభ్యత్వం తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహించారని ప్రశంసించారు. ఊరూవాడా జై టీడీపీ నినాదాలతో హోరెత్తించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్‌తో సహా




అనేక ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారు, వివిధ దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యారని తెలిపారు. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించామని హర్షం వ్యక్తం చేశారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగం.. పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థులు ఉన్మాదుల్లా మీద పడుతుంటే మీసం మెలేసి, తొడకొట్టి జై చంద్రబాబు అన్న అంజిరెడ్డి తాత తెగువ తనకు నిత్యస్ఫూర్తి అని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఏజెంట్‌గా ఉండటానికి వీలు లేదని ప్రత్యర్థి మూకలు గొడ్డలి వేటు వేసినా రక్తపు గాయాలతోనే పోలింగ్ బూత్‌లో కూర్చొని రిగ్గింగ్ అడ్డుకున్న ఉక్కు మహిళ మంజుల గారి ధైర్యం గురించి గుర్తుచేసుకున్న ప్రతిసారి తనకు గర్వంగా ఉంటుందని అన్నారు. ఏమి ఇచ్చినా, ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమని అన్నారు. ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ తమ కార్యకర్తలకు ఇస్తుందని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీలో ఏ ముఖ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నా కార్యకర్తలతో చర్చించిన తరువాతే ప్రకటిస్తారని గుర్తు చేశారు. కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను గౌరవించే ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం మాత్రమే అని అన్నారు. కార్యకర్తలకు ఉపాధి, వైద్యంతో పాటు వారి పిల్లల చదువుకు సాయం చెయ్యాలని చెబుతుంటారు. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా పవిత్రమైన బాధ్యత నాకు అప్పగించారు. ఇప్పటివరకు 2,500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం అందించాం. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5,164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందజేసాం. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించాం. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. సుమారు 5,000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్ట కాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేసాం. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు టీడీపీ కార్యకర్తల సంక్షేమ విభాగం అవిశ్రాంతంగా పని చేస్తోందని వెల్లడించారు. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలు రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించాం. చదువు పూర్తయిన వారికి ఉపాధి..ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచాం. జెండా మోసే ప్రతి కార్యకర్తకు అండగా నిలవడమే నా ఎజెండా. కొన్ని నియోజకవర్గాల నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని లక్షకు పైగా సభ్యత్వాలు చెయ్యడంతో పాటు లైఫ్ టైమ్ సభ్యత్వాలు కూడా ఎక్కువగా చేశారు, వారికి నా ప్రత్యేక అభినందనలు' అని నారా లోకేశ్ లేఖలో పేర్కొన్నారు. లైఫ్ టైమ్ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## నాడు తాగే నీళ్లు సైతం కలుషితం

### జగన్ పాలనపై మంత్రి నిమ్మల మండిపాటు
### పాలకొల్లు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన

**పాలకొల్లు,జనవరి16(ప్రజాజ్యోతి):** గత వైసిపి ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు వెనక్కి వెళ్లడంతో పాటు పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు చూడాలంటే భయపడేవారని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. నేటి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం నుండి



వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి వస్తున్నాయని చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గం 3 గ్రామాల్లో రూ 3.30 కోట్లతో సిమెంటు రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా నిర్మాణ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాడు జగన్ పాలనలో తాగే నీళ్లు సైతం కలుషితమై ఇంటి ముందు కల్లాపు వేసుకునేందుకు కూడా పనికి వచ్చేది కాదు. నేడు చంద్రబాబు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున రాబోతున్నాయి. చంద్రబాబు పాలనలో జరిగే అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేని జగన్ సొంత విష పత్రిక ద్వారా అబద్దాలు, అసత్యాలు రాయిస్తున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని విధ్వంసానికి గురిచేసి 20 నుండి 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని చెప్పారు. చంద్రబాబు 2047 నాటికి ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో మొదటి స్థానంలోకి తీసుకెళ్లాలనే విజన్ తో పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పాల్గొన్నారు.

# 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

**తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు**

**పి-4 భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్**

**ఆదాయం పెంచి రాష్ట్ర గతిని మార్చే ప్రయత్నం**

**గతంలో ఐటి అంటే ఎగతాళి చేశారు**

**గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారు**

**పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపేశారు**

**మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,జనవరి16(ప్రజాజ్యోతి):** 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు. 'టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం



జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. హెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం అని అన్నారు. 'ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళు_న్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్- పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్- పీపుల్- పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుందని వివరించారు 'గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం. ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్ఆర్‌బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ.20,645 కోట్లు వస్తుందని సీఎం వివరించారు. పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉ ఒడటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు. ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు. హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్దాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ ÷÷-ల పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గో÷-డలెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు. 'నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ - 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు' అని ముఖ్యమంత్రి అన్నారు. ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జవసత్వాలు

### ఆర్థిక ప్యాకేజీ ప్రకటించే యోచనలో కేంద్రం
### రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు సమాచారం
### కేంద్రమంత్రి కుమారస్వామి నేడు అధికారికంగా ప్రకటించే యోచన?



న్యూఢిల్లీ,జనవరి16(ప్రజాజ్యోతి): ఆర్థికంగా నష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధమైంది. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేం దుకు భారీగా సాయం అందించాలని నిర్ణయించింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ఎ÷-లాంట్ అంశంపై చర్చ జరిగింది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు సమాచారం. రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ఎ÷-లాంట్‌ను నడిపేందుకు సిద్ధమైనట్టు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలను కేంద్ర ఉ క్కుశాఖ మంత్రి కుమారస్వామి శుక్రవారం వెల్లడించే అవకాశముంది. ఇటీవల సీఎం చంద్రబాబు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీ అందించాలని కోరిన విషయం తెలిసిందే. స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటు పరం కాదని గతంలోనే కేంద్ర మంత్రి కుమారస్వామి వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మార్గాలపై పలుమార్లు మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. దీంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కార్మికుల ఆశలు చిగురించాయి. విశాఖ ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధం కావడంతో.. ప్రత్యేక ప్యాకేజీ విధివిధానాలు ఎలా ఉంటాయన్న అంశంపై కార్మిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇక ఆర్థిక ప్యాకేజీపై కేంద్రం అధికారిక ప్రకటన వెలువడితే సంస్థతో పాటు ఉద్యోగుల ఆర్థిక కష్టాలు తొలగినట్టే. నాలుగు నెలలుగా జీతాలు లేవంటూ విశాఖ ప్లాంట్ అధికారుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలిశారు. వితంతువులకు పెన్షన్లు కూడా అందడం లేదని సీఎస్‌కు వినతి పత్రం అందజేశారు. విశాఖ ఉక్కు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, ప్రభుత్వం తక్షణమే చేయవలసిన సాయం గురించి సీఎస్‌ను కోరారు. పెద్ద ఎత్తున చేపట్టిన అమరావతి నిర్మాణానికి, పేదల ఇళ్లకు నాణ్యమైన విశాఖ ఉక్కును వినియోగించేలా చూడాలని కోరారు. సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నెలకు రూ.500 కోట్లు చొప్పున నాలుగు నెలలు అడ్వాన్సుగా ఇచ్చేట్లు ఒప్పించాలని అభ్యర్థించారు. ఇక విశాఖ ఉక్కును కష్టాల నుంచి గట్టెక్కించేందుకు కేంద్రం మంచి ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని యోచిస్తోందని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఇటీవలే పేర్కొన్నారు. 7.5 మిలియన్ టన్నుల సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ఎ÷-లాంట్.. ఇటీవల కాలంలో ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. పేరుకుపోతున్న అప్పులు, కార్యకలాపాల నిర్వహణకు అడ్డంకులు, అంతర్జాతీయ మార్కెట్లో ఎదురుగాలుల కారణంగా సంస్థ ఇక్కట్ల పాలైంది. అయితే, సంస్థను ఆదుకునేందుకు ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని స్టీల్ సెక్రెటరీ సందీప్ పౌండ్రిక్ ఇటీవల జాతీయ మీడియాకు తెలిపారు.

## పక్కదారి పట్టిన సంక్రాంతి సంబరాలు

**బాబు ఏలుబడిలో జూదంగా మారిన పండగ**
**పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శలు**

కడప,జనవరి16(ప్రజాజ్యోతి): రైతుల, ప్లలెల, అల్లుళ్ళ, మహిళల పండుగగా సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగాళ్ళ, త్రాగుబోతు, పందెం రాయుళ్ళ పండుగగా తయారుకావడం దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కొన్ని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా కొడిపందేల బరులు ఏర్పాటు చేసేవారని కాని ఈ సారి అన్ని జిల్లాల్లో దాదాపు అన్ని మండలాల్లో బరులు ఏర్పాటు చేశారని తెలిపారు. బరుల వద్ద మద్యం ఏరులై పారిందని చెప్పారు. బార్లు, బెల్టు షాపులు వెలిశాయాని చెప్పారు. మూడు ముక్కలాట, మంగత్రై, జూదం విచ్చలవిడిగా జరిగినట్లు చెప్పారు. కొన్ని చోట్ల అశ్లీల నృత్య ప్రదర్శనలు జరిగినట్లు చెప్పారు. గతంలో గుడివాడ క్యాసినో గురించి విన్నామని ఈ సారి అనేక చోట్ల క్యాసినోలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బరులు టిడిపి కూటమి నాయకుల ఆదాయవనరులుగా మారాయని తెలిపారు. ఇదేనా చంద్రబాబు ఆశించిన స్వర్ణాంధ్ర అని ప్రశ్నించారు. ఇదేనా వికసిత ఆంధ్ర అన్నారు. ఇదేనా ఆరోగ్య, ఆనంద, సంపద ఆంధ్ర అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినట్లు చెప్పారు. ఇలాగే కొనసాగితే పూర్తిగా క్షీణించి అరాచక, ఆటవిక ఆంధ్ర ప్రదేశ్ అవుతుందని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## కుంభమేళాలో శ్రీవారికి నిత్యపూజలు

### దశాశ్వమేధ ఘాట్ వద్ద తిరుమంజనం

**తిరుమల,జనవరి16(ప్రజాజ్యోతి):** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన మహా కుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని తితిదే ఘనంగా నిర్వహించింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని పవిత్ర గంగా నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన స్నపన తిరుమంజనం స్థానిక భక్తులను భక్తి పారవశ్యానికి లోను చేసింది. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష సూక్తం, నారాయణ సూక్తం, మొదలైన పంచ సూక్తాలను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు. సహస్రధారాపాత్రతో అభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదనంతరం శ్రీ చక్రతాళ్వార్‌నుమంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ గంగా నదిలోకి తీసుకువెళ్లారు. అక్కడ శ్రీ చక్రతాళ్వార్ కు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి చక్రస్నాన మహోత్సవాన్ని నిర్వహించారు.

## బడి బయట పిల్లల గుర్తింపు



**నాగిరెడ్డిపేట్,జనవరి16(ప్రజాజ్యోతి):** బడి బయటి పిల్లలను గుర్తించేందుకు సీఆర్పీలు సర్వే చేపట్టారు.ఇందులో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండాలో గురువారం బడిబయట సర్వే నిర్వహించారు.ఈ సర్వే లో భాగంగా ఆరు నెలలుగా బడికి వెళ్లకుండా ఉన్న ఏడో తరగతి విద్యార్థిని సంధ్యను గుర్తించారు. ఈ సందర్భంగా సీఆర్పీలు రాజు, కృష్ణస్వామి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపించాలని సూచించినట్లు వారు తెలిపారు.

## ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా - 2025

**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** జనవరి 20, 2025 న బిచ్కుంద ప్రభుత్వ ఐటిఐ లో ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా నిర్వహించబడనుందనీ ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళా ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను కల్పించడానికి విశేషంగా ఆహ్వానించబడినది. ఫుడ్ డివిజన్ (హైదరాబాద్) , వరుణ్ మోటార్స్ , మహేంద్ర మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొనబోతున్నాయి.అభ్యర్థులకు ముఖ్య సూచనలు..హాజరు కాగోరు అభ్యర్థులు క్రింద పేర్కొన్న ధృవపత్రాలను తప్పనిసరిగా తీసుకురావలెను 1)ఐటిఐ పాస్ సర్టిఫికెట్ 2) 10వ తరగతి మెమో 3) ఆధార్ కార్డ్ 4) అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీ tho వెబ్సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలి.కార్యక్రమ వివరాలు తేదీ 20 జనవరి 2025 సమయం ఉదయం 10:00 గంటలకు స్థానం ప్రభుత్వ ఐటిఐ, బిచ్కుంద. ఈ కార్యక్రమం అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందే మరియు ఉపాధి పొందే అద్భుతమైన అవకాశం. కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయమని మనవి. మరింత సమాచారం కోసం ప్రిన్సిపాల్ ,ప్రభుత్వ ఐటిఐ, బిచ్కుంద,కామారెడ్డి జిల్లా, తెలంగాణ EMail Id:- govtiti bichkunda@gmail.com నందు సంప్రదించవలెనని తెలిపారు

## సాగుకు ఉపయోగం లేని భూముల పరిశీలన


✻ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తాడ్వాయి జనవరి 16 (ప్రజా జ్యోతి)** సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తాడ్వాయి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 107 లోని భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలకై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలోని భూములను పరిశీలించడం జరుగుతున్నదని తెలిపారు. గత రికార్డుల ఆధారంగా వ్యవసాయానికి అనువుగా లేని భూముల వివరాలు ఈ నెల 20 లోగా పరిశీలన బృందాలు పరిశీలిస్తారని తెలిపారు. ఆయా క్షేత్ర స్థాయిలో పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ లు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ రహీముద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి

✻ మహమ్మద్ షబ్బీర్ అలీ



**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే లు వినోద్, రాంమోహన్, ఖైరతబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిణి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెంజల్ మండలానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రాక

**రెంజల్, జనవరి 16(ప్రజాజ్యోతి ):** నేడు రేంజల్ మండలనికి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రెంజల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసో ఉత్సవాలు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. తొలుత మెగా రక్త దాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భడతలపై సమాజంలో ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలు నడిపే ముందు సాధారణ రూల్స్ తెలిసి ఉండాలని, తప్పుడు త్రోవలో వాహనాలను నడుపకూడదని, అలా నడిపే సమయంలో ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడడం చేయకూడదని, వాహనాలు అతివేగంగా నడిపించకూడదని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, మత్తు పానీయాలు సేవించి వాహ నాలు రదుపరాడని తెలిపారు. ఆపద్రతాభవంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి, కొన్ని సమయాల్లో ప్రాణాపాయం కలుగుతుందని తెలిపారు. లింగం పేట్ లో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దలనీ తెలిపారు. సామాజిక సేవలో భాగంగా దాతలు 200 హెల్మెట్ లు పంపిణీ చేయడం జరుగుతున్నదని, వాటిని తప్పని సరిగా ధరించి వాహనాలు నడుపాలని తెలిపారు. పోలీసు వారి సహకారంతో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. అతి వేగం, రాష్ గా వెళ్ళడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సగటున దేశంలో 1.70 లక్షల మంది, రాష్ట్రంలో 6000మంది, కామారెడ్డి జిల్లాలో 270 మంది ప్రమాదాల వలన మరణిస్తున్నారని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. ప్రతీ వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, షీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్, హెల్మెట్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, అడ్వకేట్ మొయిన్ అహ్మద్ ఖాద్రి, డిఎస్పీ, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా ముగ్గుల పోటీలు



**భీమ్ గల్ జనవరి 16 ప్రజాజ్యోతి** కుల మతాలకు అతీతంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని యోగ గురూజీ పర్శ అనంత్ రావు అన్నారు. గురువారం భీమ్ గల్ పట్టణం లోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణలో యోగ టీం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో మైనారిటీ యువతులు పాల్గొనడం ఆనందం ఇచ్చిందన్నారు. ముగ్గుల పోటీల్లో కుల మతాలకు అతీతంగా యువతులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అన్నారు. యోగ టీం ఆధ్వర్యంలో భవిష్యత్తు లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నేటి యువతకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు యోగ టీం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన లాస్య, తోపారం సంతోషిని, పిల్లోళ్ల రవళి, చిన్న పిల్లల్లో నుండి మంచిర్యాల వసంత, మంతెన హర్షిని, రింశా ( మైనారిటీ ) లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో బద్రి జలజ, నర్సయ్య, జావ్వాజీ భూమయ్య, శివ కుమార్, జేజే నర్సయ్య, రమేష్, శ్రీధర్, గణేష్, పురస్తు లింబాద్రి, ఎస్పీ ప్రవీణ్, బాపూరావు, నవీన్, సురేందర్, చారి, శ్రీనివాస్, భూపాల్, గోవర్ధన్, శ్యామ్, సర్వ సమాజ్ అధ్యక్షులు శెవ్వ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌పిఎల్ సీజన్5 క్రికెట్ టోర్నమెంట్

విజేతగా తులసి వారియర్స్ టీమ్




**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క టోర్నమెంట్లో ఆరు ఫ్రాంచైజర్లు అంజి టీవీ బజరంగీస్ ,డిష్ రవి రేంజర్స్, హోమ్ డీజే డైమండ్స్, రంగు టైగర్స్, రాయర్స్ అఫ్ మహిపాల్, మరియు తులసి వారియర్స్ టీంలు పాల్గొనడం జరిగింది. నాలుగు రోజులగా ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంటు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్లో డిష్ రవి రేంజర్స్ వర్సెస్ తులసి వారియర్స్ తలపడగా హోరాహోరీ గా జరిగిన ఫైనల్లో తులసి వారియర్స్ టీం ఆర్ పి ఎల్ సీజన్ 5 విజేతగా నిలవడం జరిగింది. ఈ యొక్క టోర్నీలో ప్రారంభ మ్యాచ్ నుండి చివరి మ్యాచ్ వరకు మంచి ప్రతిభ చూపి బ్యాటింగ్ లో 169 రన్స్ చేసి, బౌలింగ్లో 13 వికెట్లు తీసినటువంటి తులసి వారియర్స్ టీం కెప్టెన్ చింటుకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలవడం జరిగింది. ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా బండ కింది రమేష్ నిలవడం జరిగింది.

అదేవిధంగా టోర్నీ ఆధ్యాంతం ఫిల్డింగ్ లో ఉత్తమ ప్రతిభ చూపిన టువంటి తులసి వారియర్స్ టీమ్ మెంబర్ గుర్రాల రాజుకు బెస్ట్ ఫిల్డర్ అవార్డు, టోర్నీ ఆధ్యాంతం బ్యాటింగ్లో రాణించిన రాయార్స్ ఆప్ మహిపాల్ టీమ్ మెంబర్ వంశి సచిన్ కు బెస్ట్ బ్యాటర్ అవార్డు, టోర్నీ ఆధ్యాంతం బౌలింగ్లో రాణించిన రంగు టైగర్స్ టీం సభ్యుడు రాజ్ కుమార్ కు బెస్ట్ బౌలర్ అవార్డు లకు పొందారని ఆర్ పి ఎల్ సీజన్ 5 మేనేజ్మెంట్ మిల్కా తెలపడం జరిగింది.తులసి వారియర్స్ టీమ్ ఫ్రాంచైజర్స్ దోమల శ్రీధర్ మాట్లాడుతూ తులసి వారియర్స్ టీమ్ ను ముందు ఉండి ఆర్పిఎల్ సీజన్ 5 విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ కెప్టెన్ చింటును అభినందించడం జరిగింది.అదేవిధంగా తులసి వారియర్స్ తరపున వెటర్నర్ ప్లేయర్గా దిగి ఆధ్యాంతం ఆకట్టుకున్న ఆటతో అలరించి కీలకమైన ఫైనల్ బ్యాటింగ్లో 19 రన్స్ చేసి,బౌలింగ్లో మూడు వికెట్లతో రాణించి ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచి జూనియర్స్ కి ఆట విధానం ఏంటిదో తెలిపిన టువంటి సీనియర్ ప్లేయర్ బండ రమేష్ కి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.అదేవిధంగా ఆర్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ కు టెక్నికల్ టీం గా ఆరుగురు ప్రవీణ్ , బండ రమేష్, శ్రీధర్ గౌడ్, గుర్జకుంట స్వామి, భూపతి శ్రీనివాస్ మరియు బాలరాజు,గ్రామ పెద్దలకు నాలుగు రోజులపాటు టూర్ ని ఆద్యంతం ముందుండి టోర్నమెంట్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. అదేవిధంగా టోర్నీ నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించినటువంటి మిల్కా మరియు గ్రౌండ్ టీం మెంబెర్స్ కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం తెలిపారు.


## ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్

**నాగిరెడ్డిపేట్ జనవరి16(ప్రజాజ్యోతి):** ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తాండ గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ టి స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ తాము సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని,కుటుంబం మరియు మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా,ప్రభుత్వ బ్యాంకులలో పొదుపు చేయాలని సూచించారు. బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చని, వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగు పరుచుకోవచ్చన్నారు.వీటితోపాటు ఏటీఎం వాడకం గురించి అందరూతెలుసుకోవాలని మరియు ప్రజా ప్రయోజిత పథకాలైనా అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా మనం ఉన్నా లేకున్నా మన కుటుంబానికి ఒక ఆర్థిక భరోసాగా లభిస్తుందన్నారు.అలాగే నాణేల నాణ్యత, మన్నిక మరియు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మన్, బ్యాంకింగ్ బ్యాంకుల లో అందించేటటువంటి సేవలపై అవగాహన కలిగించేందుకు,లింగంపేట,ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట మండలాలలో సంస్థ ప్రతినిధులు పనిచేస్తున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అనవసరమైనటువంటి లింకులను ఓపెన్ చేయొద్దని, మరియు ఓటీపీలను తెలియని వ్యక్తులతో చెప్పకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు మన్నె క్రిష్ణ జోడు లక్ష్మణ్,గ్రామ మాజీ సర్పంచ్ వసురాం,గ్రామ పెద్దలు మాల్యా నాయక్, దేవి సింగ్, రౌజ్య,రెడ్యా,రవి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల ప్రచారం



**తాడ్వాయి జనవరి 16(ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం సంతాయపేట గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులను జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన ఎమ్మెల్యే మదన్మోహన్ చేస్తున్న అభివృద్ధి పనులు బాగున్నాయని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి ,గ్రామ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ, మండల సమన్వయ కమిటీ సభ్యులు, బండారి సంజీ వులు, రాజు పంతులు, కోటగిరి మురళి, జంగం జగదీశ్వ ర్, మ్యడం బాలయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలను సేకరించాలి

✻ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమమంతు

✻ సిరికొండ, ధర్పల్లి మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో నిజామాబాద్, జనవరి 16 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని ఆయా గ్రామాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటిస్తూ, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును తనిఖీ చేశారు. పెద్దవాల్గోట్, సిరికొండ, మైలారం, దుబ్బాక, ధనంబండతండా తదితర గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు, సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేంగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్ర స్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సిరికొండ మండల స్పెషల్ ఆఫీసర్ నాగూరావు, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.





## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 16:** అక్క పెళ్లి కోసం చేసిన అప్పును ఎలా తీర్చాలని మనోవేదనకు గురై యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన పల్లె బిక్షపతి కుమారుడు పల్లె కృష్ణ 23 సం, వ్యవసాయం, సెంట్రింగ్ పని కి వెళ్ళేవాడు గత సంవత్సరం అక్క పెళ్లి కోసం తెలిసిన వారి దగ్గర, బంధువుల దగ్గర అప్పులు తెచ్చాడు. అప్పులు తిరిగి చెల్లించాలన్న ఉద్దేశంతో వ్యవసాయం చేయాలని మరికొంచెం అప్పులు వెచ్చించి పొలంలో బోరు వేయగా అది ఫెయిల్ కావడంతో కృష్ణ గత కొన్ని రోజులుగా మనోవేదనకు గురయ్యాడు . దీంతో గురువారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లిన కృష్ణ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. అందరితో కలుపుగోలుగా ఉండే కృష్ణ చిన్న వయసులో అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రతిఒక్క వాహనదారులు నియమాలను పాటించాలి




**జహీరాబాద్, జనవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన మహీంద్రా అండ్ మహీంద్ర ప్యాక్టరి వద్ద గురువారం సాయంత్రం 36వ జాతీయ రోడ్డు భద్రత మసోత్సవా బాగంగా దెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది మహీంద్ర అండ్ మహీంద్రా ప్యాక్టరి సిబ్బందికి రోడ్డు భద్రత అవగాహన కల్పించారు. కరపత్రాలు ఇస్తూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చూచించరు. వాహనలు జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదలు, వాహనాల మరమ్మతులు ఉంటే ఎన్ఏహెచ్ఏఐ హెల్ప్ లైన్ నెంబర్ 1033 కాల్ చేసి వారి సహాయం పొందవచ్చు అని చూచించరు. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది మరియు మహీంద్రా అండ్ మహీంద్ర ప్యాక్టరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఒకే విడతలో చెల్లించాలి

* అంబేద్కర్ యువజన సంఘం
* మాజీ అధ్యక్షులు జేరుపోతుల పెద్ద లక్ష్మణ్



**చిన్నాకోడూర్, జవరి 16(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కూలీలకు ఇచ్చే ఆర్థిక సమయాన్ని ఒకే విడతలో చెల్లించాల ని. అంబేద్కర్ యువజనసం ఘం మాజీ అధ్యక్షులు జేరిపో తుల పెద్ద లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ జీవో 42 ను సవరిం చి ఒక్క ఎకరం లోపు ఉన్న ప్రతి కూలి కుటుం బానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఆర్థిక సమయం అందిం చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది అవుతు న్నందున రెండో విడతలో చెల్లిస్తే కూలి కుటుంబాలు ఆరువేల రూపా యలు నష్టపోతున్నందుకు ఒకే విడతలో రూ. 12 ఆర్థిక సహాయం అందజేసి ఎన్నికల హామీకి కట్టుబడి పడాలన్నారు.

## బాధితుడికి సెల్ ఫోన్ అందజేత



**జగదేవపూర్:జనవరి16(ప్రజాజ్యోతి)** పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి గురువారం అందజేశారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం జగదేవపూర్ గ్రామానికి చెందిన Dr. యాదగిరి (శైలజగిరి హాస్పిటల్) గారు గత నెల క్రితం తేది: 16-12-2024 రోజు, తన యొక్క IPhone-11 సెల్ ఫోను, బస్వాపూర్ గ్రామంలో పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు జగదేవ్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సాంకేతిక విభాగంకి చెందిన కానిస్టేబుల్ జి. నాగరాజ్ -9630(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ కి పిలిపించి సెల్ ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫోన్, ఇతర వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఫ ఫోన్ బాధితుడు డా. యాదగిరి గారు పోలీస్ లను అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జగదేవపూర్ పోలీస్ లు సూపర్ అని కొనియాడారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

* ప్రజాపాలనలో వర్గాలన్నిటికీ సమన్యాయం
* దోపిడి విధానానికి స్వస్తి
* బి ఆర్ ఎస్ గగ్గోలులో అర్థం లేదు
* 26 న పథకాల అమలుకు సి ఎం శ్రీకారం
* జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** ప్రజా పాలనలో దోపిడి విధానానికి స్వస్తి పలికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఈనెల 26 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నాడు జిల్లాలోని కొల్చారం మండలం పరిది రంగంపేటలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి లతో కలిసి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో పాల్పడ్డ అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని సదుద్దేశంతో జిల్లా అధికార యంత్రాంగానికి అర్హుల ఎంపిక విధానాన్ని ప్రభుత్వం అప్పగించిందని ఆయన పేర్కొన్నారు. 10 ఏళ్ల పాటు పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ రైతులకు నిరుపేదల పేరిట పథకాలను ప్రవేశ పెడుతూ అక్రమంగా వేల కోట్లు సంపాదించుకున్న నాయకులు ప్రభుత్వం పతకాలు అమలు చేస్తుంటే రైతులకు అన్యాయం చేస్తుందని బి ఆర్ ఎస్ ఆరోపిస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రుణమాఫీ, అభయ హస్తం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్తు వంటి పథకాల అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేసి అమలుకు శ్రీకారం చుట్టడం అభినంద నియమన్నారు. పార్టీలకతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ సేవ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అలాగే గత పది ఏళ్లలో నిరుపేదలను బి ఆర్ ఏస్ పార్టీ గుర్తించకుండా విస్మరించిందని వ్యాఖ్యానించారు. రేవంతు ప్రజాపాలనలో రేషన్ కార్డుల మంజూరు తో పాటు ప్రతి గ్రామంలో అన్ని కుల, మతాల కతీతంగా అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర విద్యను అభ్యసించే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నడుం బిగించారని జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బండి సుజాత రమేష్, మాదవి శ్రీశైలం, భాద్య,మాజీ సొసైటీ చైర్మన్ వంజరి మల్లేశం,అంజగౌడ్, దుర్గేష్, రవీందర్ గౌడ్, గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి,మల్లేశం తదితరులు ఉన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం



నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయ్ పాల్ రెడ్డి.

**నారాయణఖేడ్:** క్రీడలలో గెలుపోటములు సహజమని ఎవరు కూడా దానికి సీరియస్ గా తీసుకోవద్దని నారాయణ ఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తహసిల్దార్ మైదానంలో మోడీ కప్ సీజన్ 2 లో క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులను బహుమతులను ప్రధాన చేశారు. మొదటి బహుమతి గాను రూ .55555 రెండవ బహుమతి రూ.25555 అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడలు ఆడాలి , క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిస్తే పొంగిపోవద్దని ఓటమిపాలైతే కృంగిపోద్దని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం ఎంతో అవసరమని వారన్నారు. క్రీడల్లో గెలుపొందిన మొదటి విజేతగా నిలిచిన బిఎస్ వీర్ శెట్టి టీంమ్ నీ మరియు రెండో బహుమతి నిలిచిన వినయ్ టీంమ్ ని సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, స్థానిక ఎస్సై శ్రీశైలం, బిజెపి సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిఎస్ విరిశెట్టి. కౌన్సిలర్లు సద్దాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, న్యాయవాది బసవరాజ్, పతీరీ రామకృష్ణ, విలాస్ రావు, కాంగ్రెస్ యువ నాయకులు బియస్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం అత్యవసర సమావేశం

* ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు వార్డు సభలు నిర్వహణ
* ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులు ఎన్నిక
* వార్డు ప్రజలందరూ విధిగా పాల్గొనాలి
* మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్




**హుస్నాబాద్, జనవరి 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం పురపాలక సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24వ తారీఖు వరకు జరిగే వార్డు సభలలో కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు అందరూ కలిసి ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు, కొత్త రేషన్ కార్డులు మంజూరు వార్డు సభ ద్వారా ఎన్నిక జరుగుతుందని కావున వార్డు సభలో ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు. దీనిలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇవ్వాలని కోరడం జరిగింది. పట్టణంలో చాలామందికి రేషన్ కార్డులు అప్లికేషన్ పెట్టుకున్న ఈ లిస్టులో రాలేని వారు మున్సిపల్ కార్యాలయంలో తమ అప్లికేషన్ పెట్టుకోవాలని కోరారు. నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అర్హత ఉన్నవారికి అందరికీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ లు కొంకటి నళిని దేవి, బోజు రమా దేవి, కోమటి స్వర్ణ లత, పెరుక భాగ్యరెడ్డి, చిత్తారి పద్మ, మ్యదరబోయిన వేణు, గోవింద రవి, దొడ్డి శ్రీనివాస్, భూక్య సర్వజన, జనగామ రత్నమాల, వల్లపు రాజు, బొజ్జ హరీష్, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, యండి ఆయూబ్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# యంఆర్పి యస్ జెండా ఆవిష్కరణ



**మర్కూక్ జనవరి 16(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కు ముఖ్య అతిథులు గా వచ్చినటువంటి ఎంఇఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు మైస రాములు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కీలక దశకు చేరుకున్న సందర్భంగా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఎస్సి వర్గీకరణ సాధించుకోవడానికి ముందు వరుసలో ఉండాలని వారు అన్నారు. ఈ సమావేశానికి ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు మాదిగ మరియు ఎంఆర్పిఎస్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్ మాదిగ మరియు ఎంఆర్పిఎస్ మార్కుక్ మండలం ఇంచార్జి బొమ్మని మహేష్ మాదిగ ఎంఆర్పిఎస్ మార్కుక్ మండలం అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ మండల అధికార ప్రతినిధి బక్కోళ్ల శరత్ బాబు మాదిగ ఉపాధ్యక్షులు మరిగళ్ళ ప్రసాద్ మాదిగ మరియు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మొండి బిక్షపతి మాదిగ జాలని యాదగిరి మాదిగ చాట్లపల్లి చిన్ని కృష్ణ మాదిగ కర్రోళ్ల నర్సింలు మాదిగ చాట్లపల్లి సత్యం మాదిగ జాలని కరు ణాకర్ మాదిగ లు హాజరయ్యారు. ఈ సమావేశం ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షుడు న్యాలపల్లి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఉపాధి హామీ

* ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలని
* ఆర్డీఓ కార్యాలయం ముందు దళిత బహుజన ఫ్రంట్ నాయకులు ధర్నా.
* భూ నిర్వాసితుల బాధలపై ప్రభుత్వం స్పందించకుంటె ఉద్యమాన్ని ఉదృతం చెస్తాం.
* డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్



**రాయపోల్ జనవరి 16 ప్రజాజ్యోతి:** మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఉపాధి హమి పథకం పనులు చూపించాలని, ఇందిరమ్మ అత్మీయ భరొసా పథకన్ని వర్తింప చేయాలని, అర్ అండ్ ప్యాకెజిని అమలు చేయాలని అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని డిమాండ్ చెస్తూ ద ళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గురువారం గజ్వేల్ అర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అర్డి ఓకు వినతిపత్రం సమర్పించి చర్చించి పనికి దరఖాస్తులు ఇ చ్చారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు భూ సేకరణ చట్టం 2013 చట్టం ప్రకారం అర్ అండ్ అర్ ప్యాకెజి అందని కుటుంబాలకు అందివ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు600 మందికి అర్ అండ్ ప్యాకెజీ అమలు చెయలేదన్నారు.దాదాపు 800 మంది ఒంటరి మహిళలకు అర్ అండ్ అర్ ప్యాకెజి అమలు చే యకుండా గత ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చెస్తు న్నాయన్నారు. 1000 మంది నిర్వాసితులకు ప్లాట్లను కేటా యుంచలేదని,400 మందికి ప్లాట్ లకు పొజిషన్ చూపించలే దన్నారు. మరో 400 ఎకరాలకు నష్టపరిహారం నేటికి అందిం చలేదన్నారు.. 18 సంవత్సరాలు నిండిన కొంత మంది వ యోజను లకు సైతం అర్ అండ్ అర్ ప్యాకెజిని అమలుచేయ లేదన్నారు. 123 జిఓ ప్రకారం బలవంతంగా భూములు స్వాధీనం చెసుకున్నప్పటికి రైతులకు రుణమాపి అమలు చే యలేదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటె ఉద్యమాన్ని ఉధృ తం చెస్తామని హెచ్చరించారు.ఎర్రవల్లి పంచాయతీ కార్యద ర్శి కి పనికి దరఖాస్తుఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా అనంతరం నిర్వాసిత కాలనీలో ని ఎర్రవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామికి డిబిఎఫ్ అధ్వర్యంలో 91 మంది కూలీల సంతకాలతో పని కి దరఖాస్తు లు సమర్పించారు. జాబ్ కార్డు లు మా వద్ద మా పనులు ఎక్కడపనులు కల్పించాలని, ఇంది రమ్మ అమృత భరోసా పథకం కింది నిర్వాసితులకు 12 వేల ఆర్థిక సహాయం అందించాలని,అర్ అండ్ ప్యాకెజి అమలు చెయాలని నినాదాలు చేశారు|గ్రామీణ ఉపాధి హమి పథకం కింద ఏర్రవళ్ళి,సింగారం ,వేములఘట్,ఏటిగడ్డ కిష్టాపూర్, కిష్టాపూర్ తండా,పల్లె పహడ్,నగరం,నగరం తండా, రాంపూర్,లక్ష్మిపూర్,బాపన్ బంజేరు పల్లి గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులైన కూలీలకు జాబ్ కార్డులు ఉన్నప్పటికి గత 5 సంవత్సరాలుగా పనులు చూపించకపొవడం వలన ఇబ్బంది పడుతున్నారన్నారు.వేరు వేరు మండలాలకు,భవన నిర్మాణ పనులకు గజ్వేల్ అడ్డాకు వెళ్ళి పనులు దొరకక అర్థాకాలితో అలుమటిస్తున్నారని ఆవెదన వ్యక్తం చేశారు..ఉపాధి హమీ కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని కోరారు. నిర్వాసితుల సమస్యల పై ప్రభుత్వం స్పందించకుంటె త్వరలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు నిర్వాసితులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి



**జగదేవపూర్:జనవరి16(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, తెలంగాణ కళాకారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన దోమ పోచయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారిణి దోమ చంద్రకళ భర్త పోచయ్య మృతి బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో చంద్రకళ కీలక పాత్ర పోషించడానికి పోచయ్య కారణం అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ రాష్ట్ర నాయకులు పెద్ద యాదగిరి, రాజు, పెరిక సునీత, లావణ్య, అరుణ, లలిత తదితరులు ఉన్నారు.

## ప్రజా, బహుజన కళాకారుడు ప్రభాకర్ మృతి తీరని లోటు

-ప్రజా వాగ్గేయకారుడు మాష్టార్జీ



**రాయపోల్ /దౌల్తాబాద్ జనవరి 16 ప్రజాజ్యోతి:** ప్రజాబహుజన కళాకారుడు గంగధారి ప్రభాకర్ మృతి తీరని లోటని ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు మాష్టార్జీ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ప్రజా,బహుజన కళకారడు గంగాధరి ప్రభాకర్ సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సంతాప సభకు విచ్చేసిన అతిధులు ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాష్టార్జీ మాట్లాడుతూ గంగాధరి ప్రభాకర్ తమ వెంట అనేక కళ ప్రదర్శనలు ప్రదర్శించాడని నేను చదువు కొనుబొత అనే నాటికలో నృత్య గానం చేశాడన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దొపిడి,పీడన,అన్యాయం అసమాతలకు వ్యతిరేకంగా ప్రభాకర్ ప్రజా చైతన్యం కొనసాగించాడన్నారు.ప్రభాకర్ తమ్ముడు మహేందర్ సమాజ మార్పుకు జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడన్నారు.ప్రభాకరన్ కుటుంబానికి అండగా నిలువాలన్నారు. ఈ సంతాప సభలో బొల్లం రాజేష్ ప్రభాకర్ పై పాడిన పాటలతో బంధు మిత్రులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల త్యాల నర్సింలు, మన్ కీ బాత్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, మిరుదొడ్డి జర్నలిస్ట్ కె.మహేష్, ప్రభాకర్ తమ్ముడు మహేందర్, బహుజన నాయకులు జంగం రాజేశ్వరరావు, కళాకారుడు తుడుం స్వామి, స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు

అద్దాల మందిరం వద్ద నెల రోజుల పాటు జరిగిన పూజలు



**రాయపోల్ జనవరి 16 ప్రజా జ్యోతి** ధనుర్మాసం శుభ సందర్భంగా నెల రోజుల పాటు అద్దాల మందిరం వద్ద పూజలు ఘ నంగా నిర్వహించారు. ధనుర్మాసం చివరి రోజు సందర్భంగా గు రువారం నాడు సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ నామమే శాశ్వతం అన్నారు. రామకోటి రా మనామాన్ని లిఖించడానికి భక్తులు కొంత సమయాన్ని కేటా యించుకోవాలన్నారు. చివరికి నీడలా మనకు తోడుండేది రామ నామం ఒకటే అన్నారు.

## నూతనంగా ఎన్నుకోబడిన...
## ....బీజేపీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులకు సన్మానం

**పరిగి, జనవరి 16 (ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండలింటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నుకోబడిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులకు సన్మాన కార్యక్రమంను గురువారం పరిగి పట్టణం ఎస్వీగార్డెన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



ప్రహ్లాద రావు, రాష్ట్ర బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహా, జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, యాదయ్య, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్, అదేవిధంగా సమావేశంలో సన్మాన గ్రహీతలు పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి బాలకృష్ణారెడ్డి, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, దోమ మండల అధ్యక్షులు మల్లేష్, కుల్కచర్ల మండల అధ్యక్షులు వెంకటేష్, చౌడపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు నర్సింలు వివిధ మండల అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ అనసూయ, శ్రీశైలం, కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ పార్లమెంటేరియన్ మచ్చలేని రాజకీయ నాయకుడు జైపాల్ రెడ్డి

**కొడంగల్ జనవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :**
రాష్ట్ర దేశ రాజకీయాల్లో స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి మచ్చలేని వ్యక్తిగా ఎదిగి ప్రజాసేవలు చేశారని కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం జైపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్ నాయక్



మాట్లాడుతూ జైపాల్ రెడ్డి సేవలను కొనియాడారు.రాజకీయంలో మచ్చలేని మనిషిగా ఆయన చాతుర్యాన్ని, ప్రతిభాపాటవాలను గుర్తిస్తూ ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును సొంతం చేసుకున్నాడని కొనియాడారు.పాలమూరు వలసలని పార్లమెంట్ లో వినిపించిన నాయకుడు జైపాల్ రెడ్డిని అని స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో సేవాలాల్ బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు కౌన్సిలర్ శంకర్ నాయక్ రెడ్య నాయక్ దత్తు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్ శంకర్ నాయక్ దేశ్య నాయక్ ఏఎంసి డైరెక్టర్ శేవ్య నాయక్ సుభాష్ నాయుడు సేవాలాల్ బంజారా కొడంగల్ మండల కమిటీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా ఫీల్డ్ సర్వే పై సూచన, క్షేత్రస్థాయి పరిశీలన చేసిన తహసీల్దార్

**కొడంగల్ జనవరి 16 ప్రజా జ్యోతి న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే రైతుభరోసా కి సంబంధించిన ఫీల్డ్ వర్క్ పై గురువారం కొడంగల్, దుద్యాల మండలాల తహసీల్దార్ లు విజయ్ కుమార్, కిషన్ నాయక్,వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ లు వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ సూచనల మేరకు తహసీల్దార్ లు వ్యవసాయ అధికారులు సమాలోచనలు చేశారు. గ్రామాల్లో సర్వేనంబర్ ల ఆధారంగా సాగుభూముల వివరాలు,సాగుచేసే పంటల వివరాలు,ప్రతిరైతు పొలానికి వెళ్ళి వివరాలు సేకరించాలని సూచనలు చేశారు. అనంతరం తాసిల్దార్ విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు . ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు హిమబిందు,పూజ, డిప్యూటీ తహసీల్దార్ వీరేష్, ఏఈఓ లు జ్యోతి, మాణికేశ్వరీ, భావన, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహంపై పోలీసుల విచారణ

–కేసు నమోదు చేసిన కరన్ కోట్ పోలీసులు

– వివరాలను వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

**తాండూర్ జనవరి 16 ప్రజా జ్యోతి:–**
వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో గత మూడు నెలల క్రితం జరిగిన బాల్య వివాహంపై కరన్ కోట్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చైల్డ్ లైన్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత ఏడాది అక్టోబర్ 24న బాల్య వివాహం జరిగిందనే సమాచారంతో స్మైల్ ఆపరేషన్ టీమ్ బృందం సభ్యులు ఎస్సై



మహిపాల్ రెడ్డి, చైల్డ్ లైన్ ప్రతినిధులు నరేష్ కుమార్,చంద్రప్పలతో కలిసి గ్రామంలో విచారించగా స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పదిహేను ఏండ్ల బాలికతో కడప జిల్లా పులివెందుల అమ్మకాపల్లి గ్రామానికి చెందిన సాయి కుమార్ రెడ్డి 26 సంవత్సరాల వ్యక్తితో బాల్య వివాహం జరిపించినారని వెల్లడించారు. అట్టి విషయం తెలుసుకున్న స్మైల్ ఆపరేషన్ టీం బృందం సభ్యులు బాలిక ఇంటిలోని కుటుంబ సభ్యుల వద్దనుంచి వివాహానికి సంబంధించిన ఫోటోలు సేకరించామని వివరించారు. బాల్య వివాహం పై కేసు నమోదు చేసిన కరన్ కోట్ పోలీసులు విచారణ చేపట్టామని చెప్పారు.

## నూతనంగా ఎన్నికైన ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షునికి ఘనంగా సన్మానం

**కుల్కచర్ల జనవరి 16 (ప్రజా జ్యోతి)**
కుల్కచర్ల మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కొమ్ము శ్రీనివాస్ ను మండల దళిత సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైండ్ల బాలకృష్ణ మండల కోశాధికారి శివుని సుక్కయ్య ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జ్ వెంకట రాములు సలహాదారులు నాగని ఎల్లయ్య దళిత సంఘాల అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# సాగులో ఉన్న భూములకే రైతు భరోసా

–మైనింగ్ తవ్వకాలు చేపట్టిన భూములకు రైతు భరోసా కట్

–ప్రత్యేక బృంధాలతో సర్వే చేసిన అధికారులు

–ఈనెల 20 నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు

–నాపరాతి గనుల ప్రాంతాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

**తాండూర్ జనవరి 16 ప్రజా జ్యోతి:–**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతులకు పెట్టుబడి సహాయంగా అందజేసే రైతు భరోసా డబ్బులను సాగులో ఉన్న వ్యవసాయ భూములకే అందిస్తామని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వెల్లడించారు. గురువారం రోజు తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్ పూర్ గ్రామ శివారులోని నాపరాతి నిక్షేపాలు ఉన్న ప్రాంతాన్ని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ తో కలిసి పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సాగు చేయని భూములను ప్రత్యేకంగా గుర్తించేందుకు గాను వ్యవసాయ,రెవెన్యూ శాఖ అధికారులతో సంయుక్తంగా ఐదు కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇదివరకే భూములలో నా పర్తి తవ్వకాలు జరిపిన భూములను గుర్తించేందుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. నాపరాతి తవ్వకాలతోపాటు ఇతర తవ్వకాలు జరిపి బీడువారిన భూములను గుర్తించడం కోసం ఇట్టి బృందాలు పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పంటలు పండించేందుకు సాగు చేయని భూములను గుర్తించాలన్నారు. ఇట్ ఈజ్ సర్వే కార్యక్రమాలు ఈనెల 20 వరకు పూర్తి చేసేందుకు నిర్ణయించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శ్రావణ్



,శివకుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 16(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు.
గురువారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న పనులు, వట్టి మీనపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు, పులుమామిడి పొలాల్లో రైతు భరోసా సర్వేలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను వారం రోజుల లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిపడే విధంగా అమర్చుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి కిటికీలు, వెంటిలేటర్లకు దోమతెరల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా భవనం పైన చెత్తాచెదారంతో పాటు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధిపరిచేందుకు నిధులను కేటాయించడం జరిగిందని ఇందులో భాగంగానే నవాబ్ పెట్ ఆసుపత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనీ ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే , రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా వట్టిమీనపల్లి అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకుని బియ్యం నాణ్యతను పరిశీలించారు.





అంగన్వాడికి సరఫరా చేస్తున్న బాలామృతం , బియ్యం తదితర వాటిని ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అంగన్వాడి టీచర్ కు కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు విధిగా పర్యటించి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్, మీనపల్లి పంచాయతీ కార్యదర్శి గీత లు ఉన్నారు.

## రాజీవ గృహకల్ప కాలనీలో రోడ్లు, చెత్త, దోమల, నివారణ త్రాగునీరు, సమస్యలను వెంటనే తీర్చాలి

**మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను వినతిపత్రం ఇస్తున్న రామచంద్రనాయక్ కాలనీ వాసులు**

**కుత్బుల్లాపూర్ జనవరి 16(ప్రజా జ్యోతి )**
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ 31, 32 లో గత మూడు ,నాలుగు, సంవత్సరములుగా డ్రైనేజీ పైపులు ఏళ్ల కోసం రోడ్లు తవ్వి పైపులైన్లు పూడ్చి సిసి రోడ్లు వేయడం మానేశారు.
మరి సిసి రోడ్ల కోసం కేటాయించినటువంటి ప్రజా డబ్బు ఏమైనట్టు



రోడ్డు ఎందుకు ఇయ్యలేదు. 32వ డివిజన్ డ్రైనేజీ కోసం 20 ఫీట్ల లోతు 40 ఫీట్ల వెడల్పు 50 ఫీట్ల పొడవు రోడ్డు తొవ్వి దాదాపు నాలుగు నెలలు అయిపోయిన ఇంతవరకు అటువైపు కాంట్రాక్టర్ గాని అధికారులు గానీ ప్రజలను ఓటేసి గెలిపించిన పాలకులు గానీ కనీసం కన్నీటి చూడలేదు. దాదాపు 12 వేల జనాభా నివాసం ఉంటున్నటువంటి కాలనీలో ఉన్నటువంటి రోడ్డు ప్రజానీకానికి రావడానికి కనీసం నడవడానికి కూడా దారి లేదు ఎమర్జెన్సీ అత్యవసర పరిస్థితుల్లో 108 గాని ఫైర్ ఆక్సిడెంట్ అయితే అందరూ కాళీ బూడిద అవ్వాల్సిందే కానీ అటువైపు ఫైర్ ఇంజన్ కూడా రావడానికి కనీసం వీల్లేదు. అంబేద్కర్ స్టాచ్యూ నుండి కింద తురకచెరువు 55 బ్లాక్ వరకు డ్రైనేజీ పైపులను కోసం తవ్వుతున్నారు. 55 బ్లాక్ నుండి సాయిబాబా గుడి ముందల భాగము రోడ్డు 49 బ్లాక్ వరకు డ్రైనేజీ రెండు సంవత్సరములు కావస్తున్నా ఇంతవరకు సిసి రోడ్డు వేయకపోవడం వల్ల కనీసం నడవడానికి కూడా దారి లేకుండా ఉంది చెత్త బండి దోమల్లో మందు కొట్టడానికి కూడా ఆస్కారం లేకుండా పోయింది . త్రాగునీరు అయితే చాలీచాలని త్రాగునీరు గత ఐదారు సంవత్సరంలుగా ఇదే కష్టాలు అనుభవిస్తున్నారు. అంటే ఒకసారి అధికారులు ప్రజలు ఆలోచన చేయవలసిన విషయం. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద , మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలగోపాల్ రెడ్డి , కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి గారు, 31వ డివిజన్ కార్పొరేటర్ అయితే ఎవరో కూడా ప్రజలకు తెలియదు అంటే ఒకసారి ఆలోచన చేయాలి, ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారు వీటి పైన వెంటనే చర్య తీసుకొని సద్దరు కాంట్రాక్టర్ను రద్దుచేసి ఇతర కాంట్రాక్టర్ ను పిలిపించి వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలు అనేకమై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ , ఛాంబర్ ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాపాక రమేష్, మార్తమ్మ, వెంకటరమణ, అంకిరెడ్డి ఎల్లారెడ్డి, గణేష్ మధు, మల్లేష్ సత్యనారాయణ తోలుకుంద్రి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా దేవాలయాల అభివృద్ధి

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై వారిని అభినందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాన్నున్న రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని కమిటీలో పూర్తి స్థాయిలో నియామకాలు చేపడుతామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాపరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




వ్యవసాయం వ్యవసాయేతర భూములను పరిశీలించిన

## తహశీల్దార్ వెంకటేష్

**బషీరాబాద్ జనవరి 16 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామంలో గురువారం రోజు తహశీల్దార్ వెంకటేష్ వ్యవసాయం మరియు వ్యవసాయేతర భూములను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ





సందర్భంలో తహశీల్దార్ మాట్లాడుతూ రైతు భరోసా,రేషన్ కార్డు పథకాలకు ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి మరియు క్షేత్రస్థాయిలో పొలాలకు వెళ్లి సర్వే చేయడాని ఆరు టీములుగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం సాగుచేసే భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అన్నారు.దాని ప్రకారమే క్షేత్రస్థాయిలో వెళ్లి పొలాలను పరిశీలించి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు గ్రామాలలో రేషన్ కార్డు లేని వారి ఇంటికి వెళ్లి సంబంధించిన వివరాలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, సర్వేర్ ప్రభాకర్, గోవింద్, సెక్రెటరీ,హనుమంతు, నగేష్, చంద్రశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 16(ప్రజా జ్యోతి)**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్, జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ త్రీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. హయత్ నగర్ డివిజన్ నగర శివారు ప్రాంతం కావడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని,పలు కాలనీల్లో సీసీ రోడ్ల సౌకర్యం లేకపోవడంతో ప్రజలు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సమస్య పరిష్కారం కొరకు అధిక నిధులు మంజూరు చేయాలంటూ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో డి ఈ దామోదర్,ఈ ఈ ఆశాలత, ఏ ఈ హేమ, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీను, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధి ప్రజా జ్యోతి దినపత్రిక

**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 16(ప్రజా జ్యోతి)**
ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని కళ్లెం నవజీవన్ రెడ్డి సూచించారు. ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నేడు సమాజంలో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలపై వార్తా కథనాలు



ప్రచురిస్తూ సమస్యలపై సమర శంఖం పూరిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే పత్రికలను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పాండాల శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అనుమానస్పదంగా మృతి

**సంగారెడ్డి జనవరి 16 (ప్రజాజ్యోతి)**
రాయికోడ్ మండల సంగాపూర్ గ్రామ శివారులో గల వ్యవసాయ బావి లో 11 ఏళ్ల బాలిక అనుమానాస్పదంగా స్థితిలో మరణించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన మధు



గడ్డ సతీష్ భార్య అనిత కూతురు వైష్ణవి గా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. అదే గ్రామానికి చెందిన ఎరుకల అనితను సతీష్ 12 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది. వారికి ఇద్దరు కూతుర్లు ఉండగా చిన్న కూతురు ఇటీవల మరణించగా, పెద్ద కూతురు వైష్ణవి బావిలో అనుమానస్పద స్థితిలో మరణించిందని ఎస్ఐ నారాయణ తెలిపారు. నా మనుమరాలి మృతి పై పలు అనుమానలు ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేస్తూ నానమ్మ మధుగడ్డ సమ్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**కొడిమ్యాల,జనవరి 16,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామంలో దళిత సంక్షేమ సంఘం(9వ వార్డు)నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా



తాండ్రాల వెంకటస్వామి,ఉపాధ్యక్షుడిగా బొడ్డెల్లి అజయ్,కోశాధికారిగా కొత్తూరి హరీష్,రైటర్ గా చిర్ర నవీన్ ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తాటిపర్తి శోభారాణి ఎన్నిక

**ప్రజా జ్యోతి: జగిత్యాల, గ్రామం బతికేపల్లి జనవరి,16:** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బతికేపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి శోభారాణి ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు..



## జగిత్యాల లోని పాలు వార్డు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజా జ్యోతి న్యూస్ జగిత్యాల డిసెంబర్ 16 :**
జగిత్యాల పట్టణ 7వ, 8వ వార్డులలో 1 కోటి 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయా వార్డులలో శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాఎం సంజయ్



కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, స్థానిక కౌన్సిలర్ లు కొలగాని ప్రేమలత సత్యం, వల్లేపు రేణుక మొగిలి, మల్లవ్వ, తిరుమలయ్య, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, తిరుపురం రాంచందర్, వెంకటరమణ, శంకర్, గంగాధర్, తిరుపతి గౌడ్, గంగారాం, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మల్లాపూర్ డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేరళ రాష్ట్రానికి చెందిన రాజేష్ (52)అనే వ్యక్తి మల్లాపూర్ మండల కేంద్రంలోని మినీ గురుకుల పాఠశాల వెనుకాల మోతుకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగి పిల్లలు కాకపోవడంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవ జరిగి మానసిక క్షోభ అనుభవించే వాడని, పిల్లలు కాలేరని ఇటీవల భార్య తనకు దూరంగా వెళ్లిందని మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ చేసిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ ఎస్సై కే. రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.


## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శన

**కొడిమ్యాల,జనవరి 16,(ప్రజాజ్యోతి):**
మండలం పూడూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను గురువారం మాత శిశు జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.జైపాల్ రెడ్డి సందర్శించారు. జాతీయ క్వాలిటీ అస్యూరెన్స్ ఢిల్లీ టీం అన్ని జిల్లాలో సందర్శిస్తున్న సందర్భంగా రికార్డులను అందు బాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసాడు.క్లినిక్ లో 105 రకాల మందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని,రోజు వారిగా పరీక్షల నిమిత్తం ఎన్ని శాంపిల్స్ టి హబ్ కు పంపిస్తున్నారో వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించాడు.కార్యక్రమంలో వైద్యాధికారి డా.నరేష్,డా.పరమేశ్వరి,సిహెచ్ఓ రాజశేఖర్,హెచ్ఎస్ శ్యామ్,క్వాలిటీ మేనేజర్ నాగరాజు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యువకుల స్వచ్ఛభారత్

**చొప్పదండి, జనవరి 16 ( ప్రజా జ్యోతి):**
స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర , నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్ పరిసరాలలో స్వచ్ఛభారత్ (శ్రమదానం) కార్యక్రమాన్ని వెటర్నరీ డాక్టర్ శశికాంత్, అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ రాము వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నవతరం యూత్ సభ్యులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ చల్లా అనూష్, జిట్ట కుమార్, అర్ధవిల్లి శ్రీనివాస్, మునిగంటి రాజు, కొత్త అఖిల్, వడ్లకొండ ఆకాష్, అజయ్, వెంకటేష్, నిఖిల్, శేఖర్, కైఫ్, సిద్ధార్థ, జగదీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లాకేంద్రంలో మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి

**రాయికల్., జనవరి 16 ప్రజా జ్యోతి**
జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం రాయికల్ పట్టణంలో స్థానిక వి ఎస్ గార్డెన్ లో ఎం ఎస్ సి మండల సమావేశం నిర్వహించారు. ఇట్టి



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు లక్ష డప్పు లతో హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7 న భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి వేలాది గా తరలి వచ్చి విజయవంతం చేయడానికి ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ రానున్నారని ప్రతి గ్రామం నుండి డప్పు కళాకారులు, మాదిగ మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షులు బొనగిరి కిషన్ జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్ నియోజకవర్గ ఇంచార్చి పోడేటి సునీల్ మండల అధ్యక్షులు దోబ్బేల వేణు గోపాల్ మండల అధికార ప్రతినిధి పాలెపు సురేష్,మాజీ ఉప సర్పంచ్ భాపురపు నర్సయ్య, సీనియర్ నాయకులు తలారి రాజేష్,ఉద్యోగ సంఘం నాయకులు బొల్లె చిన్నయ్య మాదిగ సంఘం లింగపల్లి రాజేష్ ,దులూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ రేషన్ కార్డులు

**కోరుట్ల జనవరి 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**
అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు,రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు గురువారం వార్డులో అర్హత గల లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరి కొరకై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం వినతులను స్వీకరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వచ్చిన వినుతుల్లో రేషన్ కార్డులు అవసరం ఉన్నవారి కోసం ఇంటింటా సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు.వినతులు సమర్పించని వారికోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించేందుకు సమయం ఇస్తుందని తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



సహకారంతో అర్హులందరికీ సంక్షేమ అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్ ఉన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 16, (ప్రజాజ్యోతి)**
జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫైరింజన్ కూడా అందుబాటులో ఉంచాలన్నారు.




సత్పతి అధికారులను ఆదేశించారు. శ్రీలక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల రెండో తేదీ నుంచి పదో తేదీ వరకు నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు.
ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల రద్దీ దృష్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను దారి మళ్లించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓ వెంకటరమణకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్, విటమిన్ సీ మాత్రలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద చేసే ఉచిత వైద్య పరీక్షల గురించి భక్తులకు తెలిసేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.డెకరేషన్ కోసం చెట్లను తొలగించవద్దని అధికారులను ఆదేశించారు.బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి సేవ చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ కలెక్టర్ కు వివరించారు. భక్తులకు రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.
సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్పేయి, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను విజయవతం చేయండి

## - టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్

**కోరుట్ల జనవరి 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల నియోజకవర్గంలో శనివారం రోజున నిర్వహిస్తున్న నందమూరి తారక రామారావు 29,వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఎన్టీఆర్ 29,వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు యువత నాయకులు ,తెలుగు మహిళల నాయకురాలు, అందరూ కలిసి కట్టుగా పాల్గొని వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోరుట్ల, మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో, వేముల కుర్తి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు, ప్రభుత్వ ఆసుపత్రులలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఆఫీస్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ మండల నాయకులు ఎక్కడ వీలుంటే అక్కడ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు.



## బిజెపి పట్టణ అధ్యక్షునికి మాజీ ఎమ్మెల్యే సన్మానం

**చొప్పదండి, జనవరి 16 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన చిల్ల శ్రావణ్ కుమార్ ను మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ గురువారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో



మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లు గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా కార్యకర్తలకు అండగా ఉండి చొప్పదండిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కొలిమికుంట మాజీ ఎంపీటీసీ కోటేష్, ఎడవల్లి రాజారామ్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, చల్లా అనూష్, చీకటి పవన్, రాపల్లి రంజిత్, గుజ్జేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సాయం


**చొప్పదండి, జనవరి 16 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణానికి చెందిన జాగిరి రాజయ్య (70) గురువారం



అనారోగ్యంతో మృతి చెందారు. కాగా పేద కుటుంబం కావడంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం గురించి స్థానిక రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించారు. సమితి సభ్యుడు, దాత బొల్లం ప్రవీణ్ స్పందించి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారామ్, సభ్యులు పడకంటి కృష్ణ కాంగ్రెస్ నాయకులు పెరుమళ్ళ గంగయ్య, ముద్దం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై సుంకె వ్యాఖ్యలు అనుచితం

**చొప్పదండి ,జనవరి 16 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్ వైఖరిని మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ఖండించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.
మేడిపల్లి సత్యంను అనే స్థాయి నీది కాదని, ఐదు సంవత్సరాలు అధికారం లో వుండి చొప్పదండి అభివృద్ధి కి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయని నువ్వు మాట్లాడుతున్నావా అని విమర్శించారు. 10సంవత్సరాలు అధికారం లో వుండి రామడుగు బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకోలేదన్నారు. కానీ ఎమ్మెల్యే అక్కడి రైతులతో మాట్లాడి మూడే మూడు రోజులలో బ్రిడ్జి రాకపోకలు సాగేలా చేసి నాలుగు మండలాల ప్రజల కష్టాలను నెరవేర్చిన గొప్ప నాయకుడన్నారు. నీతి నిజాయితీలకు మారు పేరు మా సత్యం అన్న, నీలా ప్రతి పనిలో కమిషన్ తీసుకునే వాడు కాదని ఎద్దేవా చేశారు. మాటలు మాట్లాడితే నిన్ను వదిలేది లేదని తోడేటి డేవిడ్ మార్కెట్ డైరెక్టర్స్ పెరుమండ్ల



పేదల కొరకు ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ఇవ్వడానికి కూడా కమిషన్ తీసుకున్న నువ్వు కూడా స్థాయి గురించి మాట్లాడుతుంటే నవ్వస్తుందన్నారు. ఇంకోసారి మేడిపల్లి సత్యం గురించి మాట్లాడితే ఊరుకోబోమని, నీ స్థాయి మరచి పెద్ద పెద్ద హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, వొళ్లల కృష్ణహరి, మావురపు రాములు రవీందర్, ఈర్ల స్వామి,నల్లాల అఖిల్, కొట్టె చంద్రయ్య, దూస కైలాస పతి, కనుమల్ల రాజశేఖర్,గంగారాం,విద్యాసాగర్, పెద్ది శ్రీనివాస్,జహంగీర్, చిల్ల శంకర్, నూనె చందు, కళ్యాణపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

ఇల్లందు, జనవరి 16 ప్రజాజ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాల అర్హులకు సంబంధించి చేపడుతున్న సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీఓ డి. మధు అన్నారు. గురువారం ఇల్లందు పర్యటనలో భాగంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సర్వే జరుగుతున్న తీరును తహసిల్దార్ కోటా రవీందర్ ను




అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వేను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సూచించారు. సర్వేలో భాగంగా అర్హులైన వారిని మాత్రమే సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించాలని, అనర్హులను ఎంపిక చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండలంలో లేఅవుట్ వ్యవసాయ భూములను సర్వే నిర్వహించి రైతు భరోసాకు అనర్హులుగా గుర్తించాలని తెలిపారు. ప్రజలు సర్వే అధికారులకు సరైన వివరాలను అందించాలని, సర్వేకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోట రవికుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డులు

ఇల్లందు, జనవరి 16, ప్రజాజ్యోతి:
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందని చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియకు 24 మంది వార్డు అధికారులను నియమించడం




జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు లేనివారి జాబితా సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రావడం జరిగిందన్నారు. కేవలం వారి ఇంటికి మాత్రమే సర్వే చేయు సిబ్బంది వెళతారని, పట్టణ ప్రజలు అధికారులకు తగిన సమాచారం అందించి సర్వే కు సహకరించాలని కోరారు. ఈనెల 21వ తేది నుండి 23 వరకు రోజుకు 8 వార్డుల చొప్పున వార్డు సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితా ప్రదర్శించి ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించి తుది జాబితా రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక ప్రజాజ్యోతి

ఇల్లందు, జనవరి 16, ప్రజాజ్యోతి:
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వారి గొంతుక ప్రజాజ్యోతి జాతీయ దినపత్రిక అని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాజ్యోతి జాతీయ దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి అవినీతి, అక్రమాలను బయటకు



వెలికితీసి ప్రజలకు తెలియజేయడం ప్రజాజ్యోతి లక్ష్యమన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా మీడియా రంగం పని చేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు మీడియా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, నాయకులు ప్రసన్నకుమార్, మున్నా, కాకటి భార్గవ్, పడిదల నవీన్, ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్, ప్రజా జ్యోతి దినపత్రిక ఇల్లందు ఆర్సి ఇంచార్జ్ బత్తుల రాధాకృష్ణ, టౌన్ రిపోర్టర్ పాశం రాకేష్, జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వర్లు, సరికొండ ప్రసాద్, మాటేటి మధుబాబు, ఆవుల భాస్కర్, నందు, దాస్యం సురేంద్రబాబు, ఏఎస్ రావు, చాంద్ పాషా, గౌరిశెట్టి విజ్ఞాన్, కల్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికి ఫలితం దక్కుతుంది

### అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య

జూలూరుపాడు,జనవరి 17 ప్రజా జ్యోతి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్యను గురువారం భద్రాచలంలోని తన స్వగృహం నందు జూలూరుపాడు మండల నాయకులు, జిల్లా ఓబీసీ సేల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ఉ పాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు




రామకృష్ణ,మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, కోర్రా రవి చందర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడికి గుర్తింపు వస్తుందని తగిన ఫలితం కూడా ఉ ంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో పటిష్ట పరచాలని సూచించారు.

## ఓసి నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

ఇల్లెందు, జనవరి 16, ప్రకాజ్యోతి:
ఇల్లందు జెకె 5 ఓపెన్ కాస్ట్ విస్తరణ చేస్తున్న నేపథ్యంలో విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ పంచాయితీలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు వ్యవసాయ సాగుభూములు కోల్పోతున్న నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందించారు. గురువారం అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యేను కలిసి భూ నిర్వాసిత చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లించాలని ఓసి ప్రభావిత ప్రాంతంలో సింగరేణి సీఎస్ఆర్ నిధులు వెచ్చించి అభివృద్ధి పర్చాలని, పూర్తిగా నిర్వాసితులైన వారికి 21పిట్ సింగరేణి ఎక్స్ప్లోసివ్ మ్యాగ్జిన్ ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. 21 పిట్ క్వార్టర్స్ లో నివసిస్తున్న వారికి స్వంత స్థలాలు, ఇళ్ళు ఉన్నవారికి పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. త్రాగునీరు, రోడ్లు, సైడ్ కాలువలు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మెరుగైన ప్యాకేజీ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇక్కడి ప్రజలకు నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, సిపిఐ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, సూర్ణపాక సత్యనారాయణ, కాంగ్రెస్ నేతలు ఎట్టి హరికృష్ణ, దనసరి రాజు, టీడీపీ నాయకులు క్లింట్ రోచ్, గూళ్ళ



మొగిలి, బీఆర్ఎస్ నేత సదరం మహేష్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేతలు లాలు, గూళ్ళ సదయ్య, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు మండలాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృత పర్యటన

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 16 ప్రజాజ్యోతి :
దమ్మపేట, ములకలపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలం పూసుకుంట, కటుకూరు గ్రామాల కొండరెడ్ల ఆవాసాలను



పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొండ రెడ్ల జీవన విధానం వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండరెడ్ల అభివృద్ధికి, వారి జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పి హెచ్సీలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను అక్కడున్న వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని ఆదేశించారు. పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. మాతా శిశు సంరక్షణ చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ములకలపల్లి మండలం రామానుజయపురం లో ఉన్న ఇటుకల తయారీ కేంద్రాన్ని, నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీ లో పెంచుతున్న మొక్కలు వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు ఈ నెల 23న బృందం రాక

### గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యల పరిశీలన

### పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 16 ప్రజాజ్యోతి :
ఈనెల 20న ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన కేంద్ర బృందం 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. బుధవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చరవాణిలో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కొత్తగూడెం, పాల్వంచ పరిధి లోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. అంతేకాకుండా ఈ సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని, అలాగే జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా సర్వే వెంటనే చేపట్టాలని కోరారు.

#### 23న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ఆరు గురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్ అబ్దుల్ అజీజ్, అర్క్ టెక్ మహ్మద్ సకీబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ ఆర్. దివాకర్, ఇంజనీర్ మనీష్ జోన్వాల్, ఎఫ్.పి.డి ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ వస్తున్నట్లు తెలిపారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని, వారు కోరిన రెవిన్యూ డిపార్ట్ మెంట్ (భూ సేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్, ఏవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. వారి పర్యటనలో భాగంగా సదరు బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని, వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని కోరారు.

#### విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉ పయోగపడుతుందన్నారు.

#### కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు...

జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## ముమ్మరంగా రేషన్ కార్డ్ సర్వే.

సత్తుపల్లి జనవరి16 ప్రజా జ్యోతి.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డు సర్వేలను,మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో 23 మంది ఆఫీసర్లతో సర్వే గురువారం ప్రారంభించారు. వార్డుల్లో ప్రతి ఇంటికెళ్లి అర్హత గల వారికి రేషన్ కార్డు ఇచ్చే విధంగా సర్వే ప్రక్రియ ముమ్మరంగా



జరుగుతుంది. ఈ సర్వే ఈనెల 20 తేది వరకు జరుగుతుందని, వార్డులలో గల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 7వ వార్డ్ లో వార్డ్ ఆఫీసర్ బుర్రి వెంకటేశ్వర్లు సర్వే చేస్తూ రేషన్ కార్డుకు కావలసిన అర్హతలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పూర్తి డేటాను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, రామారావు,రామకృష్ణ, నజీర్,హమీద్,స్వప్న గుంట్రు సూర్య పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందాలి ఏ.ఎం.సి దోమ.

సత్తుపల్లి జనవరి16 ప్రజా జ్యోతి.
అర్హులందరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. గురువారం వేంసూర్ మండల అధికారుల తోటి రైతు వేదికలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు కొత్త పథకాలు అమలు చేస్తుందని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు



వంటి బృహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టడంతో అర్హులందరికీ కచ్చితంగా పథకాలు చేరే విధంగా శ్రీకారం చుట్టాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ధి జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, బట్టి, ఎమ్మెల్యే మట్టా రాగమయి వారి సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని,ఇలాంటి సంక్షేమ పథకాలు నిరుపేదలకి కచ్చితంగా అందాలని అధికారులకు సూచించారు. ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్,ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకట అప్పారెడ్డి,ఏవో,ఏపిఎం, ఏపీవో,ఉపాధి సిబ్బంది, ఐకెపి సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల నూతన పెయింటర్ సంఘం కమిటీ ఎన్నిక.

కారేపల్లి, జనవరి 16, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రంలో గల సంత వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గురువారం మండల పరిధిలోని పెయింటర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ



సమావేశంలో నూతన మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గత కొద్దిరోజుల కిందట ఏర్పాటు చేసుకున్న కమిటీని తాత్కాలికంగా ఎందుకు ఇవ్వడం జరిగింది. నూతనంగా ఏర్పాటు అయిన కమిటీలో అధ్యక్షులుగా నక్క సురేష్, ఉపాధ్యక్షులు కె .సాయి, కార్యదర్శి జి రవి, కోశాధికారి పి. సత్యం, సహాయ కార్యదర్శి ఏ. వెంకటేష్, గౌరవ సలహాదారులుగా జే. కుమార్ యాదవ్, జి .నరసింహారావు, ఆదేర్ల రామారావు, పాషా కమిటీ సభ్యులుగా రమేష్, జానీ, ఖదీర్ మాలిక్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### 100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు

### మద్దులపల్లిహోమార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల

### ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక

### బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సీపీ లతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హో వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు.హో ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్లహోప్రమాద విస్తృతి తగ్గిందనిహోమంత్రి తెలిపారు.
భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని



సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకుహో వచ్చేలోగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉ ండాలనిహోఅన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలోహోఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు.హోనూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.హోమార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కుహోస్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నీడలేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

**- అధికారులు సమన్వయంతో,సమర్థవంతంగా సర్వేను నిర్వహించండి**

**- మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్**

మల్లాపూర్ డిసెంబర్ 16,ప్రజాజ్యోతి : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు సమన్వయంతో, సమర్థవంతంగా నిర్వహించాలని మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు రైతు భరోసా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల యొక్క సర్వేలో భాగంగా మల్లాపూర్





మండలంకేంద్రంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ మేరకు ఆర్డీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల యొక్క సర్వేలో అధికారులు సమన్వయంతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశి కుమార్,ఎమ్మార్వో వీర్ సింగ్, ఎంపీఓ జగదీష్,ఆర్ఐ సురేష్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి..

చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

మొదటిపేజీ తరువాయి..

సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ



స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రతి నిరు పేదకు లబ్ధి చేకూరేలా ఎంపిక జరగాలి

**రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త**

**రేషన్ కార్డులు జారీ,ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయంతో గ్రామ సభలు నిర్వహించాలి:రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిలి**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి16:** నిరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా ఇంచార్జీ దామోదర రాజనర్సింహ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రతి నిరు పేదకు లబ్ధి చేకూరేలా ఎంపిక జరగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్



రెడ్డి, ప్రత్యేక అధికారి రవి, జిల్లా శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, కూచుకుల్ల రాజేష్, మేఘా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూలంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు విజయేందిర బోయి,, బదావత్ సంతోష్, ఆదర్శ్ సురభి,బి.ఎం. సంతోష్, ఆయా జిల్లాల ఆదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగాఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణ కు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు.పథకాల అమలు లో భాగంగా నిర్వహించే గ్రామ సభలలో ఎమ్మెల్యేలు, ఇందిరమ్మ కమిటీలను బాఘస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార లోప%శీ%, సమన్వయం లోప%శీ% ఉండకూడదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పథకాలను అమలు చేయాలన్నారు. కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో జరిగే గ్రామ సభల్లో తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా రెండు, మూడు గ్రామాలలో పాల్గొంటామని ఆయన తెలిపారు. ఐదు రోజుల కార్యక్రమ సమాచారం నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యే లకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉన్న వారికి పథకాల వర్తింపు పై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో నాలుగైదు గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటే అవగాహన వస్తుందన్నారు. గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొనడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే గ్రామాల వారిగా ఎంత మంది లబ్ధిదారులు, ఎన్ని నిధులు మంజూరు అయ్యాయో గణంకాల తో కూడిన సమాచారం ఎమ్మెల్యేలకు ఇస్తే ఆయా గ్రామాల్లో వాళ్ళు పర్యటించిన సమయంలో ఆయా గ్రామాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిధులు ప్రభుత్వం ఎన్ని కేటాయించింది అని ప్రజలకు చెప్పే ఆస్కారం ఉంటుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు లోపాలు లేకుండా పకడ్బందీగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.లబ్దిదారుల ఎంపిక కు క్షేత్ర పరిశీలన,గ్రామ సభలు .నిర్వహణ అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగాలని, అర్హులు మిస్ కావొద్దన్నారు. ఆన్ లైన్ లో టిక్ చేయకపోవడం వల్ల అర్హులు కాకుండా పోతున్నారని ఆయన చెప్పారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిశితంగా సర్వే చేయాలని సూచించారు.గూగుల్ మ్యాపింగ్ ద్వారా సర్వే చేస్తున్నారా లేదా అని మంత్రి ప్రశ్నించారు.



నిబంధనలకు విరుద్ధంగా ఏమి చేయ వద్దని తెలిపారు. కొత్త పథకాల అమలు లో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు.వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలంలోని ఓ గ్రామంలో రేషన్ కార్డుల దరకాస్తులలో వ్యత్యాసం వచ్చిందని మంత్రి ఉదహరిస్తూ చెప్పారు. నాలుగు పథకాలలో ఎక్కడా కూడా ల్యాప్స్ లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో సభలు పెట్టేముందు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో ఒక రోజు ముందే టామ్ టామ్ వేయించి గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీలను, గ్రామైక్య మహిళా సంఘాలను భాగస్వాములు చేయాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు ఆత్మీయ భరోసా ఒక గొప్ప పథక%శీ% అని తెలిపారు. ఆ పథకం వర్తించని వారు నిరాశ చెందకుండా వారిని ఉపాధి పనికి వెళ్లాలని సూచించి, మరోసారి దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం గురించి ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. అలాగే సొంత స్థలం లేని వారికి మలి దఫా లో ఇళ్ళు వస్తాయని జాగా లేని





వర్తింపులో అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిగిన చోటే స్క్రూటినీ కూడా అక్కడే చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. ఇండ్లు ఉన్నవారిని అర్హుల జాబితా నుంచి వెంటనే తొలగించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో ఉన్న పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అక్కడి ప్రభుత్వం తో చర్చించి జూరాలకు 5 టీఎంసీల నీటిని వదిలేలా చూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరారు. జర్నలిస్టులు కూడా ఇందిరమ్మ ఇండ్లను అడుగుతున్నారని ఒకసారి పరిశీలించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచు కుళ్ళ రాజేష్ రెడ్డి కోరారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో టెక్నికల్, ప్రాక్టికల్ సమస్యలు తలెత్తుతున్నాయని, క్షేత్రస్థాయిలో ఫిల్టర్ చేసిన జాబితాను గ్రామ సభలో పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. ఎస్సి నియోజకవర్గంలో ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రులను కోరారు.

# ముగిసిన షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు.

బహుమతులు అందజేసిన అజ్మీర వీరన్న.

**కారేపల్లి, జనవరి16, ప్రజా జ్యోతి :** సంక్రాంతి సందర్భంగా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న మూడు మండలాల షటిల్ బ్యాట్మింటన్ పోటీలు బుధవారం రాత్రి రైల్వే స్టేషన్ రోడ్



లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఫైనల్ మ్యాచ్ తో ముగిశాయి. సంక్రాంతి సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఆదాయ పన్ను అధికారి లావుడియా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో సింగరేణి, కామేపల్లి, ఇల్లందు మండలాల షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో మూడు మండలాల నుంచి సుమారు 25 జట్లు తలపడ్డాయి. ఫైనల్ లో కామేపల్లి జట్టు కెప్టెన్ మేఘ వర్షిత్, యశ్వంత్, కారేపల్లి జట్టు కెప్టన్ షేక్ అమీర్ పాషా, కాకాటి సాయి జట్ల మధ్య జరగగా మూడు సెట్లు మ్యాచులు 2-1 తో కామేపల్లి నాయుడు టీం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది, ద్వితీయ స్థానం కారేపల్లికి చెందిన అమీర్ టీం కైవసం చేసుకుంది. విజేతలకు లావుడియా జీవన్ లాల్ ప్రధాన అనుచరుడు సింగరేణి మండలానికి చెందిన అజ్మీర వీరన్న చేతుల మీదుగా బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మ్యాచ్ ప్రారంభానికి ముందు లావుడియా జీవన్ లాల్ వీడియోకాల్ లో యువకులకు సందేశం తెలియజేశారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలనే ఉద్దేశంతో చేసిన చిన్నపాటి ప్రయత్నానికి తనవంతుగా సహాయపడినందుకు సంతోషంగా ఉందన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి షీల్డ్, 5016, ద్వితీయ బహుమతి షీల్డ్, 3016 రూపాయాలను అందజేశారు. టోర్నీ మొత్తంలో



అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు మెగా వర్షిత్ కు ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అజ్మీర వీరన్న మాట్లాడుతూ నేడు సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మైదానంలో క్రీడలు కనుమరుగవుతున్నాయని భవిష్యత్తు తరాలకు ఇది ఎంత మాత్రం సరైనది కాదన్నారు. టోర్నీ నిర్వహించాలనే సంకల్పం చేసిన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఇలానే టోర్నీలో నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అజ్మీరా వీరన్న, సురేందర్ మనియర్, మేదరి టోనీ, ఎండి అనీఫ్, నరేష్, గంగరాబోయిన మురళి, శ్యామ్, నిర్వాహక కమిటీ సభ్యులు జూపల్లి రాము, జూపల్లి అశోక్, దామెర్ల నాగరాజు, సాతునూరి జన్ వెస్లీ, షేక్ మహబూబ్, గజ్జెల సంపత్, అద్దంకి విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజలాల పంపిణీలో కీలక నిర్ణయం

పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది. 811 టీఎంసీల్లో రెండు రాష్ట్రాల వాటా తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.



## నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ - అః÷ు)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967